Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

సంపుటి :1 సంచిక : 93 హైదరాబాద్ శనివారం 16 - 12 - 2023 పేజీలు : 8 రూ.4






మరో సంచలన నిర్ణయం తీసుకున్న

# రేవంత్ సర్కార్

**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలకు సెక్యూరిటీని తొలగిస్తూ కీలక ఉత్తర్వులు వెలువరించింది. ఈ మేరకు పోలీస్ శాఖకు రేవంత్ రెడ్డి సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలతో మాజీ ఎమ్మెల్యేలు, మంత్రుల వద్ద ఉన్న గన్‌మెన్‌లను పోలీస్ శాఖ వెనక్కి పిలిపించింది. అయితే అవసరమైన వారికి మళ్లీ సెక్యూరిటీని పునరుద్ధరించే అవకాశం ఉంది.మరోవైపు.. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలకు పోలీస్ శాఖ గన్‌మెన్‌లను కేటాయించింది. ఇక ఎవరెవరికి గన్‌మెన్స్ అవసరమనే దానిపై ఇంటెలిజెన్స్ అధికారులు సమీక్షించనున్నారు. ఆ తర్వాత ప్రభుత్వానికి ఇంటెలిజెన్స్ విభాగం ఒక నివేదిక సమర్పించనుంది. అనంతరం భద్రతా కారణాలను దృష్టిలో ఉంచుకుని వారికి సెక్యూరిటీ అవసరమా కాదా అనే విషయాన్ని తేల్చనున్నారు. భద్రత అవసరం అని భావించిన వారికి మళ్లీ గన్‌మెన్‌లను కేటాయించే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.మరోవైపు తాజాగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ పాలనపై పూర్తి స్థాయి దృష్టిసారించింది. గత ప్రభుత్వంలో ఏర్పడిన లోటుపాట్లను సవరించేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయాలకు తెరలేపుతున్నారు. అధికారుల బదిలీలు, కొన్ని శాఖల్లో సమూల మార్పులు, గతంలో జరిగిన అవకతవకలపై విచారణలు,

వివరాలు 2లో

పేదల ఇళ్ల నిర్మాణానికి

## రూ.5 లక్షలు: గవర్నర్



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** తెలంగాణలో కొత్త ఇళ్లు నిర్మించుకునే పేదలకు రూ. 5లక్షలు, ఎస్సీ, ఎస్టీలకు రూ.6లక్షలు ఆర్థికసాయంగా అందిస్తామని గవర్నర్ తమిళసై ప్రకటించారు. అసైన్డ్, పోడు భూములకు త్వరలోనే పట్టాలు, కాళేశ్వరం, మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల్లో అవినీతిపై విచారణ జరిపిస్తామన్నారు. కృష్ణా జలాల్లో రాష్ట్రానికి దక్కాల్సిన వాటా సాధనకు కట్టుబడి ఉన్నామన్నారు. అమరవీరుల కుటుంబాలకు 250 గజాల ఇంటిస్థలం, గౌరవభృతి ఇస్తామని వెల్లడించారు.రూ.2 లక్షల పంట రుణమాఫీపై త్వరలోనే కార్యాచరణ ఉంటుందని గవర్నర్ తమిళిసై అసెంబ్లీలో ప్రకటించారు. ప్రతి పంటకు మద్దతు ధర, వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ ఇచ్చేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ధరణి స్థానంలో తీసుకొస్తున్న భూమాత పోర్టల్ అత్యంత పారదర్శకంగా ఉంటుందన్నారు. అప్పులతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఛిన్నాభిన్నం చేశారని, దుబారా ఎక్కడ జరిగిందో కనిపెట్టే పనిలో ఉన్నామని స్పష్టం చేశారు.

## రుణమాఫీపై ప్రభుత్వం కీలక ప్రకటన....



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** రూ.2 లక్షల పంట రుణాల మాఫీపై త్వరలో కార్యాచరణ ఉంటుందని అసెంబ్లీలో గవర్నర్ తమిళిసై ప్రకటించారు. ప్రతి పంటకు మద్దతు ధర ఇస్తాం. వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఇవ్వడానికి మా ప్రభు త్వం కట్టుబడి ఉంది. ధరణి స్థానంలో భూమాత పోర్టల్ వస్తుంది. మదర్ ఎర్త్ యొక్క పోర్టల్ అత్యంత పారదర్శకంగా ఉంటుంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అప్పుల ఊబిలో కూరుకు పోయింది. ఎక్కడ దుబారా జరిగిందో ఆరా తీస్తున్నాం' అని తెలిపారు.ఎయిర్‌పోర్ట్ మెట్రో రైల్ నిర్మాణానికి సంబంధించి తెలంగాణ ముఖ్యమంత్రి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగానే గత ప్రభుత్వం శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు ప్రతిపాదించిన మెట్రోరైల్ విస్తరణ అలైన్‌మెంట్‌ను నిలిపివేయాలని ఆదేశించారు. దానికి బదులు ఎంజీబీఎస్, ఎల్‌బీనగర్ మార్గాల్లో ఎయిర్‌పోర్టు వరకు మెట్రో రైల్ పొడిగింపుపై ప్రణాళికలను రూపొందించాలని సూచించారు.

## సిద్దిపేట జిల్లాలో విషాదం...

- భార్య, ఇద్దరు పిల్లలను కాల్చి..

ఆత్మహత్యకు పాల్పడ్డ కలెక్టర్ గన్ మెన్...



6లో

ఇరుగు దిష్టి..పొరుగు దిష్టి..

## ఊరోళ్లు దిష్టి పోవాలే..



**తెలంగాణ వీణ/ంహైదరాబాద్:** సోమాజిగూడ యశోద ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. నేరుగా నందినగర్‌లోని తన సొంతింటికి వెళ్లారు. సొంతింటికి చేరుకున్న కేసీఆర్‌కు సాంప్రదాయ పద్ధతిలో దిష్టి తీసి, హారతితో ఇంట్లోకి స్వాగతం పలికారు. అనంతరం కేసీఆర్ తన ఇంట్లోకి అడుగుపెట్టారు.కేసీఆర్‌కు ఎడమకాలి తుంటి ఫ్రాక్చర్ కావడంతో యశోద ఆస్పత్రిలో ఆయనకు శస్త్ర చికిత్స నిర్వహించిన విషయం తెలిసిందే. వారం రోజుల పాటు చికిత్స అనంతరం కోలుకున్న నేపథ్యంలో కేసీఆర్‌ను శుక్రవారం ఉదయం డాక్టర్లు డిశ్చార్జ్ చేశారు. ఈ సందర్భంగా తనకు చికిత్స అందించిన డాక్టర్లు, నర్సులు సహా యశోద సిబ్బందికి కేసీఆర్ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. తన కోసం వచ్చిన అభిమానులకు అభివాదం చేశారు. కెసిఆర్ మరికొన్ని రోజులు నందినగర్ ఇంటిలోనే కుటుంబసభ్యులతో కలసి ఉండనున్నారు..

### మీ అందరి అభిమానానికి కృతజ్ఞతలు

క్లిష్ట సమయంలో దేశ నలుమూలల నుంచి బీఆర్ఎస్ అధినేత, కేసీఆర్ పట్ల ప్రేమాభిమానాలు కనబర్చినందుకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కృతజ్ఞతలు తెలిపారు. యశోద హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయిన తర్వాత కేసీఆర్ నంది నగర్ లోని తన నివాసానికి చేరుకున్న నేపథ్యంలో కవిత 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.తుంటి మార్పిడి శస్త్రచికిత్స విజయవంతమై యశోద హాస్పిటల్ నుంచి కేసీఆర్ డిశ్చార్జ్ అయ్యారని తెలిపారు. కేసీఆర్‌కు చికిత్స అందించిన డాక్టర్లు, నర్సులతో పాటు అన్ని విధాలా సహకరించిన దవాఖాన సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ క్లిష్టమైన సమయంలో దేశ నలుమూలల నుంచి లభించిన ప్రేమాభిమానాలకు కృతజ్ఞులమని పేర్కొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చూపిస్తాం: కిషన్ రెడ్డి

**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** తెలంగాణలో మొన్ననే అసెంబ్లీ ఎన్నికలు ముగియగా.. త్వరలో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నాయి. అయితే.. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ గురించి కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తామని.. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను అధిగమించి సీట్లు గెలుస్తామని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బీజేపీకి బీఆర్ఎస్ ఎంత దూరమో, కాంగ్రెస్ కూడా అంతే దూరమని స్పష్టం చేశారు. ఈనెల చివరి వారంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తెలంగాణకు వస్తున్నారని తెలిపారు. ఆ సమావేశంలోనే పార్లమెంట్ ఎన్నికలపై కార్యాచరణ నిర్ణయం అవుతుందని తెలిపారు. వికసిత భారత్ సంకల్ప యాత్రలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు పాల్గొంటారని కిషన్ రెడ్డి తెలిపారు. ఇతర పార్టీల ప్రజా ప్రతినిధులు పాల్గొన్న పాల్గొనకపోయినా.. బీజేపీ శ్రేణులు మాత్రం పాల్గొనాలని పిలుపునిచ్చారు. బీజేపీ నుంచి గెలిచి న ఎనిమిది మంది ఎమ్మెల్యేలు రాష్ట్రవ్యాప్తంగా పర్యటన చేస్తారని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికలపైన ఉమ్మడి పది జిల్లాల వారిగా సమీక్ష ఉంటుందన్నారు. రాష్ట్ర స్థాయి నేత ఈ సమీక్షలో పాల్గొంటారని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలకు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలని పార్టీ నేతలకు కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. విశ్రాంతి తీసుకోవడానికి సమయం లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ కలిసి పోటీ చేస్తాయని వస్తున వార్తలను కిషన్ రెడ్డి ఖండించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంతనో బీఆర్ఎస్ కూడా తమకు అంతే అని స్పష్టం చేసిన ఆయన ఒంటరిగానే పోటీ చేసి... సత్తా చాటుతమాని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.



## మరో సంచలన నిర్ణయం
# తీసుకున్న రేవంత్ సర్కార్

(మొదటి పేజీ తరువాయి)

పలువురు కీలక అధికారుల బదిలీలు వంటి చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలోనే తాజాగా పలువురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్‌గా ఐఏఎస్ అధికారిణి ఆమ్రపాలికి ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. దీంతోపాటు మూసీ అభివృద్ధి సంస్థ ఇంఛార్జ్ ఎండీగానూ ఆమ్రపాలికి అదనపు బాధ్యతలు కట్టబెట్టారు.ఇక విద్యుత్ శాఖలో మాత్రం భారీ మార్పులకు సీఎం రేవంత్ రెడ్డి పూనుకున్నారు. ట్రాన్స్‌కో, జెన్‌కో ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా రిజ్వీని నియమించింది. ఇప్పటికే ఇరిగేషన్ సెక్రటరీగా ఉన్న రిజ్వీకి ఈ పదవిని కట్టబెట్టారు. ట్రాన్స్ కో జేఎండీగా సందీప్ కుమార్ ఝూను ఎంపిక చేశారు. ఇక టీఎస్ఎస్పీడీసీఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ముషారఫ్ అలీ.. టీఎస్ఎన్పీడీసీఎల్ (వరంగల్) ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి నియమితులయ్యారు. డిప్యూటీ సీఎం ఓఎస్డీగా ఐఏఎస్ అధికారి కృష్ణప్రసాద్, అగ్రికల్చర్ డైరెక్టర్‌గా గోపీకి కొత్త బాధ్యతలు అప్పగించారు. మరోవైపు.. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సతీమణి, ఐఏఎస్ అధికారిణి శైలజా రామయ్యర్‌కు ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. వైద్యారోగ్య శాఖ ముఖ్య కార్యదర్శిగా శైలజా రామయ్యర్ నియామకం జరిగింది.

## కాంగ్రెస్ ప్రభుత్వం గవర్నర్‌కు
# అన్నీ అబద్ధాలు చెప్పింది: కడియం



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ చేసిన ప్రసంగంలో కొత్తదనం లేదని భరస ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలపై స్పష్టత ఇవ్వలేదన్నారు. గవర్నర్ ప్రసంగం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను చదువుతున్నట్లుగా ఉందని విమర్శించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కడియం మాట్లాడారు.గత పదేళ్లలో రాష్ట్రం అధోగతిలో పడుతోందని గవర్నర్ ప్రసంగంలో పేర్కొన్నారు. రాష్ట్రంలో పంట దిగుబడి, విస్తీర్ణం పెరిగిన మాట వాస్తవం కాదా? వరి ధాన్యం ఉత్పత్తికి 24 గంటల కరెంటు ఇచ్చింది నిజం కాదా? అంతకుముందు తెలంగాణకు జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు వచ్చిందన్నారు. ఈ అంశాలన్నీ గవర్నర్ మరిచిపోయి నట్లున్నారు. అబద్ధాలు చెప్పడం గవర్నర్ కార్యాలయాన్ని అవమానించడమే. గవర్నర్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని అబద్ధాలు చెప్పింది. భారత ప్రభుత్వ హయాంలో 24 గంటల కరెంటు ఇవ్వకపోవడంతో రైతులు, ప్రజలు రోడ్డున పడే పరిస్థితులు లేవు. ప్రభుత్వం శ్వేతపత్రాలు ప్రకటించిన తర్వాత అన్ని విషయాలపై మాట్లాడతామని కడియం స్పష్టం చేశారు.

## టిఎస్‌పిఎస్‌సి సభ్యులు
# కారం రవీందర్ రెడ్డి రాజీనామా



**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** గత ప్రభుత్వంలో వరుస పేపర్ లీకేజీలతో సంచలనంగా మారిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ బోర్డులోని సభ్యుల రాజీనామాలు కొనసాగుతున్నాయి. తాజాగా బోర్డు సభ్యులు కారం రవీందర్‌రెడ్డి రాజీనామా చేశారు. కమిషన్‌లో చోటు చేసుకున్న అపవాదును సంబంధంలేని వారు కూడా మోయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇద్దరు వ్యక్తుల తప్పిదంవల్ల బోర్డు మనుగడే ప్రశ్నార్థకంగా మారందని కారం రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. కొంతమంది వ్యక్తుల స్వార్థపూరిత ఆలోచనలకు అనుగుణంగా పనిచేయలేదనే సంస్థలో జరిగిన పరిణామాలను తమకు ఆపాదించారని విమర్శించారు. టిఎస్‌పిఎస్‌సిలో సరిపడా సిబ్బంది లేకపోయినా నిరుద్యోగులకు మంచి జరగాలనే ఉద్దేశంతో నియామక ప్రక్రియ వేగమంతం చేశామని పేర్కొన్నారు. నిరుద్యోగులకు టిఎస్‌పిఎస్‌సిపై ఉన్న అపోహను పక్కన పెట్టాలని పేర్కొన్నారు.

# ముస్లింలను అగౌరవపరచడమే వారి లక్ష్యం

**- షాహీ ఈద్గా మసీదు సర్వేపై అసదుద్దీన్**



**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** ముస్లింలను అగౌరవపరచడం కొంత మంది లక్ష్యంగా పెట్టుకున్నారని ఎంఐఎం అధినేత, ఎంపి అసదుద్దీన్ ఓవైసి అన్నారు. మధురలోని షాహీ ఈద్గా మసీదు సర్వేకు అలహాబాద్ హైకోర్టు అనుమతించింది. దీనిపై ఓవైసి స్పందించారు. బాబ్రీ మసీదు తీర్పు తర్వాత, ఇది సంఘ్ పరివార్ దుశ్చర్యలకు బలం చేకూరుస్తుందని తాను చెప్పిన విషయాన్ని ఓవైసి గుర్తు చేశారు. ప్రార్థనా స్థలాల చట్టం అటువంటి వ్యాజ్యాన్ని నిషేధించినప్పటికీ అది జరుగుతూనే ఉందన్నారు. మధుర వివాదం దశాబ్దాల క్రితమే మసీదు కమిటీ, ఆలయ ట్రస్ట్ మధ్య పరస్పర అంగీకారంతో పరిష్కరించబడిందని గుర్తు చేశారు. అయినప్పటికీ ఒక కొత్త సమూహం ఈ వివాదాలను రేకెత్తిస్తోందన్నారు. అది కాశీ అయినా, మధుర అయినా, లక్నోలోని తిలే వాలి మసీదు అయినా, అదే గుంపు.న్యాయస్థానం ముందు వాలుతోందన్నారు. ప్రార్థనా స్థలాల చట్టం ఇప్పటికీ అమలులో ఉన్నా ఈ బృందం చట్టాన్ని, న్యాయ ప్రక్రియను అపహాస్యం చేసిందని విమర్శించారు. జనవరి 9న సుప్రీంకోర్టు ఈ అంశాన్ని విచారించాల్సి ఉండగా సర్వేకు ఆదేశించాల్సిన తొందరేమిటని అసదుద్దీన్ ప్రశ్నించారు. నిరంతరం ముస్లింలను లక్ష్యంగా చేసుకునేందుకు ఆసక్తి చూపుతున్నప్పుడు 'ఇవ్వండి, తీసుకోండి' అని బోధించకండి అని ఆయనన్నారు. ఇకపై చట్టం పట్టింపు లేదని, ముస్లింల గౌరవాన్ని దెబ్బకొట్టడం ఇప్పుడు లక్ష్యంగా మారిందని ఆరోపించారు.

---

# విశ్రాంత రైల్వే ఉద్యోగుల ఫిర్యాదుల పరిష్కారం కోసం పెన్షన్ అదాలత్



**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** దక్షిణ మధ్య రైల్వే పెన్షన్ అదాలత్ – 2023ను సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో శుక్రవారం నాడు నిర్వహించింది. ఈ కార్యక్రమములో ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ కిషోర్ బాబు, ఇతర సీనియర్ రైల్వే అధికారులు వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. దక్షిణ మధ్య రైల్వేపరిధిలోని ఆరు డివిజన్లు అంటే సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్ , గుంటూరు నాందేడ్ , వర్క్ షాప్‌లు ఇతర యూనిట్లు విశ్రాంత రైల్వే ఉద్యోగుల ఫిర్యాదులను పరిష్కరించేందుకు వారి వారి ప్రాంగణంలలో వేర్వేరుగా పెన్షన్ అదాలత్‌ను నిర్వహించాయి.ఈ అదాలత్‌కు పెద్ద ఎత్తున హాజరైన విశ్రాంత రైల్వే ఉద్యోగులు తమ పెండింగ్ ఫిర్యాదులపై అధికారులతో మాట్లాడారు. పింఛనుదారులకు భవిష్యత్తులో ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వారు సకాలంలో తెలియజేయాలని తద్వారా సమస్యలను సత్వరమే పరిష్కరించడానికి వీలు అవుతుందని అధికారులు సూచించారు. విశ్రాంత రైల్వే ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారానికి కృషి చేసిన దక్షిణ మధ్య రైల్వే అధికారులను అభినందించారు.

# ప్రేమించి మోసం చేసిన యూట్యూబర్ అరెస్టు



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** ప్రేమించిన యువతిని వివాహం చేసుకుంటానని నమ్మించి, శారీక సంబంధం పెట్టుకున్న యూట్యూబర్‌ను నార్సింగి పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. యూట్యూబర్, నటుడు చందు సాయి నార్సింగికి చెందిన ఓ యువతిని ప్రేమించాడు. వివాహం చేసుకుంటానని చెప్పడంతో కొద్ది రోజుల నుంచి చందుసాయితో సదరు యువతి సన్నిహితంగా ఉంటోంది. ఈ క్రమంలోనే 2021, ఏప్రిల్ 25వ తేదీన తన బర్త్‌డే అని చెప్పి ఇంటికి పిలిపించుకున్నాడు. కూల్‌డ్రింక్‌లో మత్తుమందు కలిపి ఇవ్వడంతో అది తాగిన యువతి మత్తులోకి వెళ్లింది. దీంతో యువతిపై చందుసాయి అత్యాచారం చేశాడు. మెలకువ వచ్చిన తర్వాత గమనించిన యువతికి వివాహం చేసుకుంటానని చెప్పి నమ్మించాడు. పెళ్లి చేసుకుంటానని చెప్పడంతో యువతి నమ్మి పోలీసులకు, తల్లిదండ్రులకు ఫిర్యాదు చేయలేదు. గత కొంత కాలం నుంచి వివాహం చేసుకోవాలని చెప్పినా కూడా చందు విషయం దాటవేస్తున్నాడు.నిలదీసి అడిగేసరికి రూ.3కోట్లు కట్నంగా ఇస్తే వివాహం చేసుకుంటానని చెప్పాడు. దీంతో తాను చందుసాయి చేతిలో మోసపోయానని గ్రహించిన యువతి నార్సింగి పోలీసులను ఆశ్రయించింది. దీంతో పోలీసులు చందుపై అత్యాచారం, మోసం కింద కేసులు నమోదు చేశారు. చందుతో పాటు అతడి తల్లిదండ్రులు సహా మరో ఇద్దరిపైనా కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. కాగా చందు అసలు పేరు చంద్రశేఖర్ సాయి కిరణ్. యూట్యూబ్‌లో చందుగాడు పేరుతో ఫేమస్ అయ్యాడు. చందుగాడు, పక్కింటి కుర్రాడు యూట్యూబ్ ఛానల్స్‌లో వీడియోలు చేస్తూ డబ్బు, పేరు సంపాదించుకున్నాడు. అతడు చేసే కామెడీ, ఎంటర్టైన్మెంట్ వీడియోలకు లక్షల్లో వ్యూస్ వస్తుంటాయి. చందుగాడు యూట్యూబ్ ఛానల్‌కు ఐదున్నర లక్షల పైచిలుకు సబ్‌స్క్రైబర్లు ఉన్నారు.

# డొమెస్టిక్, ఇంటర్‌నేషనల్ ట్రావెల్స్ బ్రోచర్ ఆవిష్కరించిన ఆర్ వి టూర్స్ అండ్ ట్రావెల్స్

**- 22 సంవత్సరాల అనుభవం.. లక్షలాదిమంది కష్టమలర్ల నమ్మకం : అధినేత ఆర్.వి రమణ వెల్లడి**



**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాల నుంచి బెస్ట్ టూర్స్ అండ్ ట్రావెల్స్ అవార్డులను సొంతం చేసుకున్న ఆర్‌వి టూర్స్ అండ్ ట్రావెల్స్ ప్రై.లి. సంస్థ 2024 సంవత్సరానికి గాను ట్రావెల్ ఎక్సపోను నిర్వహిస్తూ ఎక్స్ పోలో భాగంగా 2024 కు సంబంధించిన డొమెస్టిక్ అండ్ ఇంటెర్నేషనల్ బ్రోచర్లు ను మీడియా సమక్షంలో శుక్రవారం నాడు ఆవిష్కరించింది.ఈ సందర్భంగా ఆ సంస్థ అధినేత ఆర్.వి. రమణ మాట్లాడుతూ గత 22 సవత్సరాలుగా స్థిరమైనటువంటి రేట్ కార్ట్ తో సంవత్సరం మొత్తం ఒకే విధమైనటువంటి రేటును ఫిక్స్ చేస్తూ పర్యాటకులకు అందించేటటువంటి ఒకే ఒక్క సంస్థ ఆర్ వి టూర్స్ అండ్ ట్రావెల్స్ అని.. విమాన రేట్స్ లో కానీ కరెన్సీ రేట్స్‌లో కానీ ఎటువంటి తేడా వచ్చినా.. చెప్పిన రేట్స్‌లో ఎలాంటి మార్పు లేకుండా ఆర్.వి. ట్రావెల్స్ ప్యాకేజీలను అందిస్తుందని తెలిపారు. అంతే కాకుండా ట్రావెల్ ఎక్స్ పో 2024 లో బుకింగ్ చేసుకున్న కస్టమర్లకు డొమెస్టిక్ ప్యాకేజీకి సంబంధించి 10 శాతం డిస్కౌంట్ , ఇంటర్నేషనల్ ప్యాకేజీకి సంబంధించి 5 శాతం డిస్కౌంట్ అందిస్తున్నట్లు ఆర్‌వి .రమణ తెలిపారు.ఈ ట్రావెల్ ఎక్స్ పోలో కేవలం 10 వేల రూపాయలతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నవారికి 2024 డిసెంబర్ 31 వరకు ఏ ప్యాకేజీకి వెళ్లినా.. ఈ డిస్కౌంట్ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు . ఆర్‌వి. టూర్స్ అండ్ ట్రావెల్స్ సంస్థ ప్రధమంగా తెలుగు రాష్ట్రాల్లో ఉన్నటువంటి జిల్లా కేంద్రాలకు సైతం అందుబాటులో ఉంటుందని .. ప్రతి జిల్లాలో రెండు రోజుల పాటు ఎక్స్ పో ఏర్పాటు చేసి డిస్కౌంట్ సదుపాయం కల్పిస్తున్నామని అన్నారు. ఇలాంటి అద్భుత అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోగలరని ఈ సందర్భంగా ఆర్‌వి. రమణ కోరారు. మరిన్ని వివరాలకు మొబైల్ నెంబర్ 7032666921లో సంప్రదించండని అన్నారు.

# దక్షిణ డిస్కం సిఎండిగా ముషారఫ్ ఫరూఖీ బాధ్యతల స్వీకరణ



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా ముషారఫ్ ఫరూఖీ బాధ్యతలు స్వీకరించారు. ఐఐటి మద్రాస్ నుండి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ లో పట్టభద్రుడైన ముషారఫ్ ఫరూఖీ 2014 సంవత్సరంలో ఐఎఎస్‌కు ఎంపికయ్యారు. గతంలో జిహెచ్ఎంసి అదనపు కమిషనర్ , నిర్మల్ జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ శాఖలో డైరెక్టర్‌గా విధులు నిర్వహించారు. సిఎండీగా బాధ్యతలు చేపట్టిన అనంతరం, సంస్థ డైరెక్టర్లతో విభాగాల వారీగా సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖకు విశేష ప్రాధాన్యతను ఇస్తున్నదని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పని చేస్తూ, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు టి. శ్రీనివాస్, జె. శ్రీనివాస రెడ్డి, కె. రాములు, సిహెచ్. మదన్ మోహన్ రావు, జి. పర్వతం, ఎస్. స్వామి రెడ్డి, జి. గోపాల్ తదిత అధికారులు పాల్గొన్నారు.

# నగరంలో సీజన్‌లోనే అత్యల్ప ఉష్ణోగ్రత నమోదు



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** నగరంలో గురువారం రాత్రి ఈ సీజనులోనే అత్యల్ప ఉష్ణోగ్రత నమోదయింది. సాధారణ స్థాయికన్నా ఉష్ణోగ్రత పడిపోయిందని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక సంస్థ (టిఎస్ డిపిఎస్) డేటా తెలిపింది. హైదరాబాద్ లోని బిహెచ్ఈఎల్(11.4), రాజేంద్ర నగర్(11.5), మౌలాలి(11.9), గచ్చిబౌలి.. కుత్బుల్లాపూర్(12.7), వెస్ట్ మారెడ్ పల్లి, బండ్లగూడ, హయత్ నగర్ సగటు ఉష్ణోగ్రత 13.6 డిగ్రీల సెల్సియస్ గా నమోదయింది. ఉష్ణోగ్రత గణనీయంగా 15.2 డిగ్రీల సెల్సియస్ మేరకు పడిపోయింది. భారత వాతావరణ శాఖ హైదరాబాద్ లో తెల్లవారున పొగమంచుతో మొదలయి క్రమేణ ఆకాశం స్పష్టంగా మారుతుందని పేర్కొంది. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రత 16 డిగ్రీల సెల్సియస్ నుంచి 18 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉండగలదని తెలిపింది.

# ఓయూ వేదికగా ఇండియా స్టార్టప్ ఫెస్ట్ నిర్వహణ: విసి రవీందర్



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా ఇండియా స్టార్టప్ ఫెస్ట్ 2024 నిర్వహించనున్నట్లు ఉపకులపతి ఆచార్య దండెబోయిన రవీందర్ తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య పి. లక్ష్మీనారాయణ, ఓయూ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ విజయ్ కుమార్ దేవరకొండ, టై గ్రాడ్ ఛైర్మన్ భానుప్రకాశ్, సాఫ్ట్ వేర్ టెక్నాలజీస్ పారక్స్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకుడు డాక్టర్ జె. ఎ. చౌదరి ఆధ్వర్యంలో సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. బలమైన స్టార్టప్ వాతావరణాన్ని పెంపొందించడానికి, ఈ ప్రాంతంలో నిధులు, మార్గదర్శకత్వాన్ని సులభతరం చేయడానికి, ఇండియా స్టార్ట్ అప్ ఫౌండేషన్, ఉస్మానియా ఫౌండేషన్ కలిసి పనిచేయాలని నిర్ణయించాయి.స్టార్టప్ కంపెనీలు, పారిశ్రామికవేత్తలు, వక్తలు, సలహాదారులు, పెట్టుబడిదారులు ఒకే వేదికను పంచుకునే విధంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణతో పాటు భారత్ నలుమూలల నుంచి స్టార్టప్ కంపెనీలు పాల్గొనే విధంగా ప్రణాళిక సిద్ధం చేశారు. ఉస్మానియా ఫౌండేషన్, ఇండియా స్టార్టప్ ఫౌండేషన్ సంబంధాలు మరింత మెరుగుపడేందుకు ఉపయోగపడతాయని నిర్వాహకులు చెప్పారు. డాక్టర్ జెఏ చౌదరి భాగస్వామ్యం పట్ల ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లు ఆనందం వ్యక్తం చేశారు. డాక్టర్ జెఏ చౌదరి బెంగుళూరు, హైదరాబాద్, చెన్నైలో సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ పారక్స్ ఆఫ్ ఇండియాని స్థాపించారు. హైదరాబాద్, సైబరాబాద్ ఐటి పర్యావరణ వ్యవస్థల అభివృద్ధిలో ఆయన ప్రధాన పాత్ర పోషించారు. పోర్టల్ ప్లేయర్ సభ్యులలో ఒకరని ఇది యాపిల్ ఐపాడ్ కోసం సెంట్రల్ సిలికాన్ చిప్‌ను రూపొందించటం, రూపకల్పన చేయడానికి బాధ్యత వహిస్తుందన్నారు.

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చుదాం..



# ఆంధ్రప్రదేశ్

## చంద్రబాబుతోనే ధర్మపాలన సాధ్యం

**- టీడీపీతోనే అభివృద్ధి, సంక్షేమం : బాబు ష్యూరిటీలో**

**బీటెక్ రవి, కమలాపురం ఇన్‌చార్జి పుత్తా**



**తెలంగాణ వీణ/పులివెందుల టౌన్:** అన్ని వర్గాల ప్రజలకు ధర్మపాలన అందాలంటే చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి అన్నారు. బాబు ష్యూరిటీ కార్యక్రమంలో భాగంగా శు క్రవారం ఆర్టీసీ బస్టాండ్ కూడలి నుంచి ఇంటిం టి ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ ని గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. చంద్రబా బు ప్రవేశపెట్టిన మినీ సూపర్ సిక్స్ మేనిఫెస్టో గు రించి ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో చం ద్రబాబును సీఎంగా చేసుకోకపోతే రాష్ట్రం అంధకా రంలోకి నెట్టబడుతుందన్నారు. గత ఎన్నికల్లో వైసీపీ నేతల కల్లబొల్లిమాటలు నమ్మిన ప్రజలు ఒక్కచాన్స్ ఇచ్చినందుకు రాష్ట్రం సహా పులివెందుల అభివృద్ధి కూడా సర్వనాశనం చేశారని, ప్రజలు ఆలోచించి ఓటువేయాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో తనను గెలిపిస్తే పులివెందుల ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానన్నారు. పట్టణంలో రోడ్లు ఎక్కడ పడితే అక్కడ విచక్షణరహితంగా తవ్వడం, కిరాణా దుకాణాల ముందు గోతులు తవ్వడం ఇష్టాను సారంగా వ్యవహరించి పులివెందుల వ్యాపారాలు జరగకుండా సర్వనాశనం చేశారన్నారు. మున్సిపాలి టీలో ప్రజలకు అందాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు.వైసీపీ పాలనలో అభి వృద్ధి ముసుగులో భారీ దోపిడీ జరిగిందన్నారు. కనీసం పూర్తిస్థాయిలో రోడ్లన్నా ప్రజలకు అందించ క పోవడం దారుణమన్నారు. జగన్ ప్రతిపక్షనేతగా మద్యాన్ని నిషేధిస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక నాశిరకం బ్రాండ్లను తీసుకొచ్చి మహిళల పసుపుకుంకుమలను చెరిపేస్తు న్నారని ధ్వజమెత్తా రు. 45ఏళ్లలోపు బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు పింఛ న్ ఇస్తానని ఇచ్చిన హామీ తుంగలో తొక్కేశారన్నా రు. డ్వాక్రా సంఘాలను ఏర్పాటుచేసి మహిళలను ఆర్థికంగా బలోపేతం కోసం కృషిచేసిన దార్శనీకుడు చంద్రబాబు అని కొనియాడారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో మహిళలపై దౌర్జన్యాలు, అత్యాచారాలు పెరిగిపోయాయన్నారు. ప్రతి ఒక్కరూ టీడీపీ గెలు పుతో పాటు తనకూ ఒక్కచాన్స్ ఇచ్చి గెలిపించాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షుడు నందిపల్లె రామ గంగి రెడ్డి, మార్కెట్ యార్డు మాజీచైర్మన్ మధుసూదన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ప్రసాదరెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, అన్ని మండలాల నేతలు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### చంద్రబాబుతోనే సంక్షేమం సాధ్యం

**సికెదిన్నె:** టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి తెలిపారు. చింతకొమ్మదిన్నె మండలం కార్పొరేషన్‌లో విలీనమైన 16, 17, 18 డివిజన్లలోని సిద్ధన్నగారిపల్లె, ఆర్‌పీఎస్‌నగర్, చంద్రప్రతాప్‌నాయక్, మూలవంక, బయనపల్లె, ఏఎల్‌కాలనీల్లో జనసేన నేతలతో కలిసి బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టారు. సంక్షేమానికి మారుపేరు టీడీపీ అని ఇంటింటికీ చంద్రన్న సూపర్-6 మేనిఫేస్టోను వివరించారు. ప్రజలు వైసీపీ పాలనపై విసుగుచెంది టీడీపీవైపు ఎదురుచూస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో టీడీపీ ఘనవిజయం సాధిస్తుందన్నారు. యువనేతలు పుత్తా చైతన్యరెడ్డి, లక్ష్మిరెడ్డి, టీడీపీ నేతలు టి.వి. కృష్ణారెడ్డి, గంథం మోహన్‌బాబు, ఏటూరు రామచంద్రారెడ్డి, పసుపులేటి శివశంకర్, మునీంద్ర, నరసింహులుయాదవ్, సత్యనారాయణరెడ్డి, కేశవరెడ్డి, శ్రీను, లక్ష్మినారాయణ, జనసేన నేతలు వేణు, రెడ్డి, అర్జున్, రవితేజ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఎమ్మెల్సీ షేక్ సాబ్జి దుర్మరణం



**తెలంగాణ వీణ/అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమ గోదావరి జిల్లా ఉండి మండలం చెరుకువాడ వద్ద శుక్రవారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఎంఎల్‌సి షేక్ సాబ్జీ దుర్మరణం చెందారు. ఎంఎల్‌సి కారును మరో కారు ఢీకొట్టడంతో ఎంఎల్‌సి సాబ్జీ చనిపోయారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి సాబ్జీ మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. సాబీ మృతిపట్ల సిఎం జగన్ మోహన్ రెడ్డి, పలువురు రాజకీయ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో షేక్ సాబ్జీ గన్‌మెన్ తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన గన్ మెన్ ను స్థానిక ఆస్పత్రికి తరలించారు. శుక్రవారం ఉదయం ఏలూరులో అంగన్ వాడీ కార్యకర్తల సమ్మెలో ఆయన పాల్గొని భీమవరం వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

## ఎన్నికలపై సిఎం జగన్ కీలక వ్యాఖ్యలు..



**తెలంగాణ వీణ/అమరావతి:** కేబినెట్ సమావేశం సందర్భంగా ఎన్నికలపై ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో వచ్చినట్లు ఆంధ్రప్రదేశ్ లో కూడా నోటిఫికేషన్ ముందుగానే వచ్చే అవకాశం ఉందని జగన్ పేర్కొన్నారు. అన్ని కార్యక్రమాలు ఫిబ్రవరి మొదటి వారంలో పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. మార్చి, ఏప్రిల్ నెలల్లో కరెంట్ కోతలు ఉండే అవకాశం ఉంటుందన్నారు. ఫిబ్రవరిలోనే షెడ్యూల్ వచ్చే అవకాశం ఉందని సీఎం జగన్ పార్టీ నేతలకు సూచించారు. ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మృతి పట్ల ఏపీ కేబినెట్ సంతాపం తెలిపింది. షేక్ సాబ్జీ మృతికి ఏపీ కేబినెట్ దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ.. కేబినెట్ సభ్యులు 2 నిమిషాలు మౌనం పాటించారు.

## సమ్మె ఉధృతం

**- నాలుగో రోజూ ఉవ్వెత్తున కొనసాగిన అంగన్‌వాడీల ఆందోళన**

**- మద్దతు పలికిన ప్రజా సంఘాలు**




**తెలంగాణ వీణ/పార్వతీపురం:** అంగన్‌వాడీ కార్యకర్తలు సమ్మెను ఉధృతం చేశారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నాలుగో రోజు శుక్రవారం కూడా సమ్మెను కొనసాగించారు. జిల్లా వ్యాప్తంగా నిరసన దీక్షలతో పాటు వివిధ రూపాల్లో ఆందోళన చేపట్టారు. అంగన్‌వాడీలకు టీడీపీ, ప్రజాసంఘాల నాయకులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమను ప్రభుత్వం చిన్నచూపు చూడడం తగదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు కనీస వేతనం చెల్లించడం లేదన్నారు. నిత్యావసర ధరలు భారీగా పెరుగుతున్నా వేతనాలు పెంచడం లేదని, మెనూ చార్జీలు కూడా అరకొరగా అందజేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు అందజేయాలని కోరారు. కేంద్రాల అద్దె లు, 2017 నుంచి పెండింగ్‌లో ఉన్న టీఏ బిల్లులు, ఇతర బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా, అంగన్‌వాడీల సమ్మె కారణంగా జిల్లాలో మూతపడిన కేంద్రాలను శిశు సంక్షేమ అధికారులు బలవంతంగా తెరిచేందుకు ప్రయత్నిస్తు న్నారు. కేంద్రాల తాళాలను పగులగొట్టడంపై అంగన్‌వాడీ సిబ్బంది ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ వైఖరిని ఖండిస్తున్నారు. సాలూరులో అంగన్‌వాడీలు ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ బాల మురళీకృష్ణకు వినతిపత్రం అందజేశారు. తమ న్యాయమైన కోర్కెలను తీర్చాలని అంగన్‌వాడీల సంఘం అధ్యక్షురాలు బలగ రాధ, సీఐటీయూ జిల్లా నాయకుడు ఎన్‌వై.నాయుడు కోరా రు. దళిత బహుజన ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు టొంపల నాగరాజు సంఘీభావం తెలిపారు. గరుగుబిల్లి బస్టాండ్ ఆవరణలో అంగన్‌వాడీ కార్యకర్తలు మానవహారం కార్యక్రమం చేపట్టారు. అనంతరం ర్యాలీగా వెళ్లి తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. యూనియన్ నాయకులు గౌరమ్మ, ఎం.సరస్వతి పాల్గొన్నారు. కురుపాంలో అంగన్‌వాడీల సమ్మెకు మాజీ ఎమ్మెల్యే నిమ్మక జయరాజ్, టీడీపీ నాయకుడు ఆరిక విప్లవకుమార్, జనసేన నాయకుడు నేరడుబ్లి వంశీ, గిరిజన సంఘం నాయకుడు మండంగి శ్రీను సంఘీబావం తెలిపారు.

## ఆసరా పెన్షన్లు రూ. 3 వేలకు పెంపు



**తెలంగాణ వీణ/అమరావతి:** ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం శుక్రవారం కీలక నిర్ణయం తీసుకుంది. జనవరి నుంచి సామాజిక పింఛన్లు వైఎస్ఆర్ ఆసరా రూ. 2,750 నుండి నెలకు రూ. నెలకు 3,000 లకు పెంచింది. ఆరోగ్యశ్రీలో చికిత్స పరిమితిని రూ. 25 లక్షలకు పెంచుతూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. విశాఖపట్నం లైట్ మెట్రో ప్రాజెక్టుకు ఆమోదం పొందిన డీపీఆర్, జగనన్న ఆరోగ్య సురక్ష రెండో దశ కూడా జనవరి నుంచి ప్రారంభం కానుంది. కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల మంజూరును కూడా సంస్కరించాలని కేబినెట్ నిర్ణయించింది.

## మాయమాటలను ప్రజలు నమ్మరు

**- వంశధార డెడ్‌స్టోరేజి నుంచి నీరు ఎలా ఇస్తారు**

**- టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్**

**తెలంగాణ వీణ/అరసవల్లి:** 'టీడీపీ హయాంలో కిడ్నీ బాధితుల కోసం డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేశాం. వైసీపీ పాలనలో ఒక్క డయాలసిస్ కేంద్రాన్ని అయినా జిల్లాకు అదనంగా కేటాయించలేదు' టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ పేర్కొన్నారు. వైద్యులు లేకుండా కిడ్నీ ఆసుపత్రిని ప్రారంభించి సర్జరీలు చేస్తామని చెప్పడం హాస్యాస్పదమని, సీఎం జగన్ మాయమాటలను నమ్మే స్థితిలో ప్రజలు లేరని స్పష్టం చేశారు. శుక్రవారం శ్రీకాకుళంలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. 'టీడీపీ హయాంలో కిడ్నీ ఆస్పత్రి నిర్మాణ పనులు ప్రారంభిస్తే.. అది పూర్తిచేసేందుకు వైసీపీకి నాలుగున్నరేళ్లు పట్టింది. కిడ్నీ వైద్యులు, ప్రొఫెసర్లు లేకుండా ఆసుపత్రి ఎలా నిర్వహిస్తారు. రీసెర్చ్ సెంటర్‌లో పరిశోధన ఎలా జరుగుతుంది' అని రవికుమార్ ప్రశ్నించారు. కిడ్నీవ్యాధికి కారణాలు పరిశీలించకుండానే వ్యాధిని రూపామాపామని చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు. 'ఆఫ్‌షోర్ రిజర్వాయర్‌ను మూలన పడేశారు. ఉద్దానంలో రూ.2కే 20 లీటర్ల తాగునీటి సరఫరాను సక్రమంగా కొనసాగించడం లేదు. వంశధార డెడ్‌స్టోరేజీ నుం చి ఉద్దానం ప్రాంతానికి తాగునీరు అందిస్తామని సీఎం జగన్ చెప్పడం.. ప్రజలను మరోసారి మోసం చేయడమే. పాత ప్రాజె క్టులను పూర్తిచేయలేదు. కొత్త ప్రాజెక్టులకు పైసా కూడా నిధు లు మంజూరు చేయలేదు. కనీసం కాలువల పూడికతీతకు కూడా గతిలేదు. అయినా సరే జగన్‌రెడ్డి జిల్లా ప్రజలకు దేవుడు అని వైసీపీ నేతలు చెప్పుకోవడం విచిత్రంగా ఉంద'న్నారు. ఐటీడీపీ అధ్యక్షుడు ప్రధాన విజయరాం, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సవలాపురపు వెంకటరమణ మాదిగ, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి కోరాడ హరగోపాల్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు బొనిగి భాస్కరరావు పాల్గొన్నారు.

## తిరుమలలో దట్టంగా కమ్ముకున్న పొగమంచు



**తెలంగాణ వీణ/తిరుమల:** తిరుపతి దేవస్థానంలో శుక్రవారం భక్తుల రద్దీ కొనసాగుతోంది.క్యూ లైన్లలో భక్తులు వేచి ఉన్నారు. తిరుమలలో పొగమంచు దట్టంగా కమ్ముకుంది. పొగమంచు వల్ల శ్రీవారి పాదాలు, పాపవినాశనం మార్గాలు మూసివేశారు. శ్రీవారి పాదాలు, పాపవినాశనం మార్గాలు తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ప్రకటించింది. ఘాట్ రోడ్డులో వెళ్లే వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని టిటిడి సూచించింది.



## ఆ డబ్బు కాంగ్రెస్‌ది కాదు, మా కుటుంబానిదే: ధీరజ్ సాహు



**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ:** జార?ండ్‌కు చెందిన రాజ్యసభ కాంగ్రెస్ సభ్యుడు ధీరజ్ సాహుకు చెందిన లిక్కర్ సంస్థలు, బంధువుల నివాసాలనుంచి ఆదాయం పన్ను శాఖ అధికారులు ఇటీవల భారీ మొత్తంలో నగదు, బంగారం స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. దాదాపు వారం రోజుల పాటు ఒడిశా, జార?ండ్ రాష్ట్రాల్లోని కంపెనీలు, నివాసాల్లో జరిపిన ఈ సోదాల్లో రూ.351 కోట్ల నగదుతో పాటు, పెద్ద మొత్తంలో బంగారం కూడా పట్టుబడింది. ఈ నగదును లెక్కించడానికి బ్యాంకు అధికారులకు అనేక రోజులు పట్టగా, 40కి పైగా నగదు లెక్కించే యంత్రాల సాయం తీసుకున్నారు. ఇదంతా కాంగ్రెస్ పారీకి చెందిన్న నల్లడబ్బని బిజెపి ఆరోపిస్తోంది. కాగా ఈ వ్యవహారంపై ఎంపి ధీరజ్ సాహు తొలిసారి స్పందించారు. పట్టుబడిన డబ్బు తన కుటుంబానికి చెందినదని, దీనితో కాంగ్రెస్‌కి ఎలాంటి సంబంధం లేదని ఆయన శుక్రవారం ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ చెప్పారు.‘ స్వాధీనం చేసుకున్న నగదు నా లిక్కర్ కంపెనీలకు చెందినది. మద్యం అమ్మకాల ద్వారా వచ్చిన డబ్బు అది. ప్రతిపక్షాలు ఆరోపిస్తు న్నట్లుగా కాంగ్రెస్‌తో కానీ, మరే రాజకీయ పార్టీకి కానీ దీనితో సంబంధం లేదు’ అని సాహు చెప్పారు. పట్టుబడిన సొమ్మంతా తనది కాదని, తన కుటుం బానికి, ఇతర సంస్థలకు చెందిందని కూడా ఆయన చెప్పారు. ఇప్పుడు ఆదాయం పన్ను శాఖ దాడి చేసిందని, ప్రతి దానికీ తాను లెక్క చెబుతానని ఆయన చెప్పారు. స్వాధీనం చేసుకున్న సొమ్ము, నల్లధనమో, తెల్ల ధనమో ఐటి శాఖ నిర్ణయించే దాకా ఓపిక పట్టండని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## బ్రీత్ అనలైజర్ టెస్టులో విఫలమయిన 1761 మంది లోకో పైలట్లు



**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ:** గత అయిదేళ్లలో 1,761 మంది లోకో పైలట్లు(రైలు డ్రైవర్లు) బ్రీత్ అనలైజర్ టెస్టులో విఫలమయ్యారని, వీరిపై నిబంధనల ప్రకారం క్రమశిక్షణా చర్యలు తీసుకున్నామని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ శుక్రవారం రాజ్యసభకు తెలియజేశారు. సురక్షితమైన రైలు ఆపరేషన్ల కోసం లోకో డ్రైవర్లందరినీ సంబంధిత లాబీల్లో బ్రీత్ అనలైజర్ పరీక్షలు చేయించుకోవలసిందిగా కోరడమైనదని మంత్రి ఒక లిఖితపూర్వక సమాధానంలో తెలియజేశారు. గత అయిదేళ్ల కాలంలో మొత్తం 8,28,03, 387 బ్రీత్ అనలైజర్ పరీక్షలు నిర్వహించగా, 1,761 మంది లోకో పైలట్లు ఈ పరీక్షల్లో విఫలమయ్యారు. వీరిలో 674 మంది ప్యాసింజర్ రైలు డ్రైవర్లు ఉండగా, 1,087 మంది గూడ్సు ఇంజన్ డ్రైవర్లున్నారని ఆయన తెలిపారు. మద్యం సేవించి ఉన్నారేమో తెలుసుకోవడం కోసం జరిపే ఈ పరీక్షలో విఫలమయిన డ్రైవర్లను రైళ్లు నడపడానికి అనుమతించలేదని, వీరిపై నిబంధనల ప్రకారం తగు క్రమశిక్షణా చర్యలు తీసుకున్నామని మంత్రి తెలిపారు. జోన్ల వారీగా చూస్తే మొత్తం 16 జోన్లు ఉండగా ఉత్తర రైల్వే జోన్‌లో అత్యధికంగా లోకోపైలట్లు టెస్టులో విఫలమయ్యారని ఆయన తెలిపారు. ఈ జోన్‌లో గత అయిదేళ్లలో మొత్తం 521 మంది డ్రైవర్లు ఈ పరీక్షలో ఫెయిలయినట్లు ఆయన తెలిపారు. ఆ తర్వాత 287 మంది డ్రైవర్లతో పశ్చిమ రైల్వే జోన్ రెండో స్థానంలో ఉందని ఆయన చెప్పారు.

## ఈ దేశం అద్దె గర్భపు అడ్డాకాదు: ఢిల్లీ హైకోర్టు

**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ :** భారతదేశం అద్దెకు గర్భాశయ వ్యాపార పరిశ్రమ కేంద్రం కావాలని ఎవరూ కోరుకోరని ఢిల్లీ హైకోర్టు శుక్రవారం స్పష్టం చేసింది. సరోగసీ ప్రక్రియను క్రమబద్ధీకరించే చట్టం తీసుకురావడం సముచిత రీతిలోనే జరిగింది. సరోగసీకి ముందుకు వచ్చే వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగకుండా చేయడానికే ఈ చట్టం తీసుకువచ్చారని, భారతదేశం ఏమైనా గర్భాశయ అద్దెల వ్యాపారానికి కేంద్రం కావాలా? ఈ విధంగా మారాలని ఎవరూ కోరుకోరని తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి మన్మోహన్ , జస్టిస్ మిని పుష్కరంతో కూడిన ధర్మాసనం పేర్కొంది. సరోగసీ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకుంటూ మార్చి 14వ తేదీన కేంద్రం తీసుకువచ్చిన సవరణలతో కూడిన సరోగసీ క్రమబద్ధీకరణ చట్టం తీసుకువచ్చింది. సంబంధిత నిబంధనలను మార్చింది. దీనిని సవాలు చేస్తూ కెనడాకు చెందిన దంపతులు కోర్టును ఆశ్రయించారు. ఉత్పత్తి సంబంధిత ఔట్‌సోర్సింగ్ విధానాలను సరైన రీతిలో మల్చడం జరిగింది. ం

# నిర్భయ హత్యోదంతం జరిగి నేటికి 11 ఏళ్లు..

**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ:** దేశంలో నిర్భయ ఘటన జరిగి 11 ఏళు గడిచాయి. పరిస్థితిలో ఏమా మార్పు లేదు. ప్రతి ఒక్కరి సహకరించడం వల్ల మాకు న్యాయం లభించింది. కాని 10 నుంచి 12 ఏళ్లుగా అనేక కేసులు దిగువ కోర్టులోనే మగ్గుతున్నాయి అని నిర్భయ తల్లి ఆవేదన వ్యక్తం చేశారు. 2012 డిసెంబర్ 16న ఒక 23 ఏళ్ల పారామెడికల్ విద్యార్థిని దేశ రాజధాని ఢిల్లీలో అత్యంత క్రూరంగా అత్యాచారానికి, హత్యకు గురైంది. దేశాన్ని కుదిపేసిన ఈ అమానుష ఘటన దేశవ్యాప్తంగా ఆందోళనలకు దారితీసింది. దక్షిణ ఢిల్లీలో నడుస్తున్న బస్సులో ఆ విద్యార్థినిపై ఆరుగురు మృగాళ్లు అత్యంత క్రూరంగా అత్యాచారానికి పాల్పడ్డారు.నడుస్తున్న బస్సులో నుంచి ఆమెను రోడ్డుపైన విసిరేసి పారిపోయారు. 2021 డిసెంబర్ 29న నిర్భయ పేరుతో ప్రపచానికి పరిచయమైన బాధితురాలు సింగపూర్‌లోని మౌంట్ ఎలిజబెత్ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచింది. ఆరుగురు నిందితులలో ఒకడైన రాంసింగ్ కోర్టులో విచారణ ప్రారంభమైన కొద్ది రోజులకే తీహార్ జైలులో ఆత్మహత్య చేసుకోగా మరో నిందితుడైన బాలనేరస్థుడు మూడేళ్లపాటు బాల నేరస్థుల కరెక్షనల్ హోమ్‌లో గడిపిన తర్వాత 2015లో విడుదలయ్యాడు. మిగిలిన నలుగురు నిందితులైన ముకేష్ సింగ్(32), పవన్ గుప్తా(25),




వినయ్ శర్మ(26), అక్షయ్ కుమార్ సింగ్(31)కు 2020 మార్చి 20న తీహార్ జైలులో ఉరిశిక్ష అమలైంది.ఇప్పటికీ%డ%ఎక్కడైనా అత్యాచార ఘటనలు జరిగినపుడు ఏ ఒక్కరూ బాధితుల పక్షాన నిలబడరని నిర్భయ తండ్రి తండ్రి బద్రీనాథ్ సింగ్ ఆవేదన వ్యక్తం చేశారు. యావద్దేశం తమ పక్కన నిలబడింది కాబట్టే తమకు న్యాయం లభించిందని, మా కుమార్తెకు న్యాయం లభించేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు సాయపడిందని ఆయన అన్నారు. మహిళల పట్ల నేరాలు ఈనాటికీ తగ్గలేదని నిర్భయ తల్లి ఆశాదేవి తెలిపారు. చట్టాలు చేశారు కాని పరిస్థితిలో ఎటువంటి మార్పు రాలేదు. సమాజంలో మార్పు వచ్చే అవకాశమే లేదని ఒక్కోసారి నిరాశ చుట్టుముడుతుంటుంది. మా దగ్గరకు కూడా చాలా కేసులు వస్తుంటాయి. కాని నైతిక మద్దతు తప్ప మేము ఏమీ ఇవ్వలేము అంటూ ఆమె అసహాయతను వ్యక్తం చేశారు. నిర్భయకు న్యాయం చేసినంత మాత్రాన అందరికీ న్యాయం చేసినట్లు కాదని బద్రీనాథ్ సింగ్ వ్యాఖ్యానించారు.కొత్త సంవత్సరం నాడు న్యూఢిల్లీలో అంజలి అనే మహిళను కారుతో ఈడ్చుకెళ్లిన ఘటనలో ఏం జరిగిందని ఆయన ప్రశ్నించారు. నిందితులు తాగి ఉన్నారని దర్యాప్తులో తేలిందని, అయితే అంజలి తప్పు ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. 2022 డిసెంబర్ 31వ తేదీ రాత్రి ఢిల్లీలో ఈవెంట్ మేనేజ్‌మెంట్ ఉద్యోగిని అంజలీ సింగ్‌ను కొందరు దుండగులు కారుతో ఈడ్చుకెళ్లారు. తీవ్ర గాయాలతో కారు కిందనే ఆమె మరణించింది. 12 కిలోమీటర్లు అంజలిని ఈడ్చుకెళ్లిన దుండగులకు ఏం శిక్ష పడిందని ఆశా దేవి ప్రశ్నించారు. ఆమె కుటుంబాన్ని తాను కలిశానని, ఆమె తల్లికి ఆరోగ్యం బాగాలేదని, కుటుంబానికి అంజలి ఒక్కరే జీవనాధారమని ఆశాదేవి తెలిపారు.

# అత్యాచారం కేసులో యుపి బిజెపి ఎంఎల్‌ఎకు 25 ఏళ్ల జైలుశిక్ష

**తెలంగాణ వీణ/సోన్‌భద్ర:** అత్యాచారం కేసులో ఉత్తరప్రదేశ్‌కు చెందిన బిజెపి ఎంఎల్‌ఎకు స్థానిక కోర్టు 25 ఏళ్ల జైలు శిక్ష విధించింది. ఈ నెల 12న ఎంఎల్‌ఎను దోషిగా నిర్ధారించిన కోర్టు శుక్రవారం శిక్షలు ఖరారు చేసింది.ఈ నేపథ్యంలో ఆయన శాసనసభ్యత్వాన్ని కోల్పోయే అవకాశం ఉంది. ఉత్తరప్రదేశ్‌లోని సోన్‌భద్ర జిల్లాలో ఈ ఘటన జరిగింది. బిజెపి ఎంఎల్‌ఎ రాందులార్ గోండ్ ఏడాదిగా తనపై లైంగిక దాడులకు పాల్పడిట్లు 15 ఏళ్ల బాలిక తొమ్మిదేళ్ల క్రితం ఆరోపించింది. బాలిక సోదరుడి ఫిర్యాదుతో 2014 నవంబర్ 4న రాందులార్ గోండ్‌పై ఐపిసి సెక్షన్లతో పాటుగా పోక్సో చట్టం సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కాగా కేసు నమోదు చేసినప్పుడు రాందులార్ గోండ్ ఎంఎల్‌ఎగా లేరు. కానీ ఆయన భార్య సూర్తన్ దేవి గ్రామసర్పంచ్‌గా ఉన్నారు. 2018లో రాందులార్ బిజెపిలో చేరారు. 2022లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన దుద్ది ఎస్‌టి రిజర్వ్‌డ్ నియోజకవర్గంనుంచి పోటీ చేసి ఎంఎల్‌ఎగా గెలుపొందారు. దీంతో ఆయనపై నమోదయిన అత్యాచారం కేసును ఎంపిలు, ఎంఎల్‌ఎ కోర్టుకు బదిలీ అయింది. విచారణ జరిపిన జడ్జి అహసాన్ ఉల్లా ఖాన్ బిజెపి ఎంఎల్‌ఎ రాందులార్ గోండ్‌ను ఈ నెల 12న దోషిగా నిర్ధారించారు.శుక్రవారం శిక్షలను ఖరారు చేస్తూ 25 ఏళ్ల జైలు విక్ష విధించారు. దీంతో పాటుగా ఆయనకు రూ.10 లక్షల జరిమానా కూడా విధించారు. ఈ మొత్తాన్ని బాధితురాలి పునరావాసం ఉపయోగించాలని సూచించారు. దీంతో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. కాగా కోర్టు తీర్పు పట్ల బాధితురాలి సోదరుడు సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతం జిల్లా జైలులో ఉన్న ఎంఎల్‌ఎను పోలీసులు కోర్టుకు తీసుకువచ్చి తీర్పు తర్వాత తిరిగిజైలుకు తీసుకెళ్లారు. తీర్పు నేపథ్యంలో రాందులార్ గోండ్ శాసన సభ్యత్వాన్ని కోల్పోయే అవకాశం ఉంది. ఉత్తరప్రదేశ్‌లో పలువురు ప్రజాప్రతినిధులు ఇప్పటికే అసెంబ్లీ సభ్యత్వాన్ని కోల్పోయారు. సమాజ్‌వాది పార్టీ నేత ఆజమఖ ఖాన్, ఆయన కుమారుడు



అబ్దుల్లా ఆజమ్ ఖాన్, బిజెపి ఎంఎలె విక్రమ్ సింగ్ సైని తదితరులు ఈ జాబితాలో ఉన్నారు.

## లైంగికంగా వేధిస్తున్నారు.. చనిపోయేందుకు అనుమతి ఇవ్వండి

**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ:** సమాజంలో న్యాయమూర్తి అంటే సహజంగానే ప్రత్యేక గౌరవం, భయభక్తులు ఉంటాయి. అలాంటి న్యాయమూర్తికే పని ప్రదేశంలో అత్యంత అవమానకర పరిస్థితులు ఎదురయ్యాయి. దీంతో సదరు మహిళా న్యాయమూర్తి ఆత్మహత్య చేసుకునేందుకు సిద్ధమయినట్లు కథనాలు వెలువడ్డాయి. ఉత్తరప్రదేశ్‌లోని ఓ మహిళా న్యాయమూర్తికి పని ప్రదేశంలో లైంగిక వేధింపులు ఎదురయ్యాయి.తనతో పని చేస్తున్న కొందరు సీనియర్లు లైంగికంగా వేధిస్తున్నారని ఆరోపిస్తూ ఆమె సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి బహిరంగ లేఖ రాశారు.దీంతో ఈ ఘటనపై తక్షణమే నివేదిక ఇవ్వాలని సిజెఐ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉత్తరప్రదేశ్‌లోని బంకా జిల్లాలో విధులు నిర్వహిస్తున్న మహిళా సివిల్ జడ్జి రాసిన ఈ లేఖ తాజాగా సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ‘ సామాన్య ప్రజలకు న్యాయం న్యాయవృత్తిలో చేరిన నేను .. ఇప్పుడు అదే న్యాయం కోసం ప్రతి తలుపును తట్టాల్సి వస్తోంది.గత కొన్ని నెలలుగా జిల్లా న్యాయమూర్తి, ఆయన అనుచరులు నాపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారు. నన్ను పురుగుకంటే హీనంగా చూస్తున్నారు.రాత్రిపూట న్యాయమూర్తిని ఒంటరిగా కలవాలని ఆదేశిస్తున్నారు’ అని ఆ మహిళా జడ్జి తన లేఖలో పేర్కొన్నారు. ‘దీనిగురించి ఈ ఏడాది జులైలో హైకోర్టు అంతర్గత ఫిర్యాదుల కమిటీ దృష్టికి తీసుకెళ్లాను. అయినా ప్రయోజనం లేదు. ఈ కేసులో సాక్షులు ఆ జిల్లా న్యాయమూర్తి కింద పని చేసే వారే.తమ బాస్‌కు వ్యతిరేకంగా వారు సాక్షం చెప్పగలరని నేను ఎలా నమ్మగలను? అందుకే దర్యాప్తు పూర్తయ్యే వరకు సదరు జడ్జిని బదిలీ చేయాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేశా. కానీ కొన్ని సెకన్ల వ్యవధిలో నా అభ్యర్థనను కొట్టివేశారు. గత ఏడాదిన్నరగా నేనో జీవచ్ఛవంలా బతుకుతున్నా. నేను బతికుండి ప్రయోజనం లేదు.గౌరవప్రదంగా చనిపోయేందుకు అనుమతివ్వండి’ అంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన ఈ లేఖ తన దృష్టికి రావడంతో సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్ చర్యలు చేపట్టారు. దీనిపై తక్షణమే తనకు నివేదిక కావాలని సుప్రీంకోర్టు సెక్రటరీ జనరల్ అతుల్ కుర్హేకర్‌ను ఆదేశించారు. దీంతో ఆ మహిళా న్యాయమూర్తి ఫిర్యాదు,దానిపై విచారణకు సంబంధించిన మొత్తం వివరాలను సమర్పించాలని అలహాబాద్ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌కు కుర్హేకర్ లేఖ రాశారు.





Arpita Sahu,
Civil Judge (J.D.),
Baberu, Banda, Uttar Pradesh.

To,
The Hon'ble Chief Justice of India,
Supreme Court, New Delhi.

Sub: Open Letter to the CJI to Request Permission of END MY LIFE and a Message to all the Working Women in India.

Hon'ble Lordship,

I write this in extreme Pain and Despair. This letter has no purpose other than to tell my story and a prayer that my eldermost guardian (CJI) permits me to end my life.

I joined the Judicial Service with much enthusiasm and the belief that I would dispense Justice to the common folk. What did I know that I'll be soon rendered a beggar for Justice on every door that I go.

In the short time of my service I have had the rare Honour of being abused (the dreaded hindi mother curse word) on Dias in open court. I have been sexually harassed to the very limit. I have been treated like utter garbage. I feel like an unwanted insect. And I hoped to provide justice to others. What Naive me!

I wish to tell all the working women in India: Learn to live with sexual harassment. It's a truth of our lives. The POSH ACT is a big wholesome lie told to us. No one listens, no one bothers. If u complaint, you will be tortured. Be submissive. And when I mean no one listens, that includes the

## కాంగ్రెస్ ఎంపి ఇంట నేలమాళిగల కోసం వేట



**తెలంగాణ వీణ/రాంచి:** కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడు ధీరజ్ సాహుకు చెందిన ఒడిశాలోని డిస్టిలరీ కంపెనీపై ఆదాయం పన్ను శాఖ దాడులు జరిపి స్వాధీనం చేసుకున్న నగదు రూ.353.5 కోట్లకు పైగా ఉండగా నేలమాళిగలో దాచి ఉండచ్చని అనుమానిస్తున్న బంగారు నగలు, నగదు కోసం అధికారులు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నారు. దేశంలో ఇంత పెద్ద మొత్తంలో నగదు ఒకే దాడిలో లభించడం ఇదే మొదటిసారని ఐటి అధికారులు తెలిపారు. జార?ండ్‌లోని రాంచి, లోహర్‌దాడాలో ఉన్న ధీరజ్ సాహు రెండు ఇళ్లలో సోదాలు నిర్వహించిన అధికారులు నేలమాళిగలో దాచిన బంగారం, నగదు నిక్షేపాల కోసం చర్యలు చేపట్టారు. నాటు సారా అమ్మకం ద్వారా సాముకు చెందిన బౌధ్ డిస్టిలరీస్ కంఎనీ లెక్కల్లో చూపని వందల కోట్ల ఆదాయాన్ని సమకూర్చుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. కాగా..కాంగ్రెస్‌తోపాటు ఇతర ప్రతిపక్షాలపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎదురుదాడి మొదలుపెట్టింది. ప్రతిపక్షాలను వేధించడానికి కేంద్ర దర్యాప్తు సంస్థలను కేంద్రం ప్రయోగిస్తోందన్న ప్రతిపక్షాల ఆరోపణ కాంగ్రెస ఎంపికి చెందిన కంపెనీపై జరిపిన ఐటి దాడులలో లభించిన ధనంతో కేవలం దుష్ప్రచారమని తేలిపోయిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా శుక్రవారం ప్రకటించారు. లూటీ చేసిన అవినీతి సొమ్మును కక్కిస్తామని ప్రధాని నరేంద్ర మోడీ కూడా ప్రకటించారు. ఇదిలా ఉండగా తమ పార్టీ ఎంపి ధీరజ్ సాహు వ్యాపారాలతో తమకు సంబంధం లేదని కాంగ్రెస్ పార్టీ తెలిపింది. ఆ డబ్బు గురించి, అది ఎక్కడి నుంచి వచ్చిందన్న విషయం గురించి ఆ ఎంపీనే వివరణ ఇచ్చుకుంటారని ఆ పార్టీ స్పష్టం చేసింది.

## రానున్న రోజుల్లో సగం జనాభా నగరాల్లోనే..

**తెలంగాణ వీణ/గాంధీనగర్:** దేశంలో వేగంగా పెరుగుతున్న పట్టణీకరణ వల్ల రానున్న కొన్ని దశాబ్దాలలో దేశంలోని సగం జనాభా నగరాలలోనే నివసిస్తుందని కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి కౌశల్ కిశోర్ వ్యాఖ్యానించారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లోని మహాత్మా గాంధీ కన్వెన్షన్ సెంటర్‌లో శుక్రవారం రేపటి నివాసయోగ్యమైన నగరాలు పేరిట నిర్వహించిన ఒక సదస్సులో ఆయన ప్రసంగిస్తూ భవిష్యత్తులో నగరాలలో పెరిగిపోయే వలసలను దృష్టిలో ఉంచుకుని ప్రధాని నరేంద్ర మోడీ నగరాలలోని మురికివాడ ప్రజల కోసం వివిధ సంక్షేమ పథకాలను ప్రారంభించారని తెలిపారు. గతంలో 20 శాతం జనాభా నగరాలలో నివసిస్తే 8 శాతం జనాభా గ్రామాలలో నివసించేదని ఆయన అన్నారు. ప్రస్తుతం 30 శాతం ప్రజలు నగరాలలో నివసిస్తుంటే 70 శాతం మంది గ్రామాలలో నివసిస్తున్నారని ఆయన వివరించారు. తమ స్వగ్రామంతోపాటు నగరంలో కూడా సొంతిల్లు ఉండాలన్న నయా పోకడలు ఇప్పుడు కనిపిస్తున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. నగరాలలో జరుగుతున్న అభివృద్ధి, పెరుగుతున్న పట్టణీకరణను బట్టి చూస్తే వచ్చే కొన్ని దశబద్దాలలోనే దేశంలో జనాభా 50:50 నిష్పత్తిలో గ్రామాలలో, నగరాలలో ఉంటుందని ఆయన అంచనా వేశారు.

# ఇందిరా పార్క్ వద్ద ధర్నా చౌక్‌ను పరిశీలించిన సిపి కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి

**తెలంగాణ వీణ/హైద్రాబాద్:** నగర పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ఇందిరా పార్క్ వద్ద ఉన్న ధర్నా చౌక్ ను పోలీస్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సిపి కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపేందుకు ఒక వేదిక అవసరమని ధర్నా చౌక్ అందుకు ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. తాను సిపిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ధర్నా చౌక్ పరిసరాలు ఎలా ఉన్నాయని చూసేందుకు ఇక్కడికి వచ్చానని వివరించారు. గతంలో ధర్నా చౌక్ విషయంలో కోర్టులో కేసు వేశారని ఆ అంశం కూడా ప్రజాస్వామ్యబద్ధంగా తీర్పు వస్తుందని ఆశిస్తున్నట్టు తెలిపారు. ఇక్కడ ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉండేదని కొత్తగా నిర్మించిన స్టీల్ బిట్స్ కారణంగా ఆ సమస్య కొంత మేర తీరిందని ఆయన అన్నారు. ప్రజలు ఏదైనా నిరసన చేపట్టాలనుకుంటే ముందస్తుగా పోలీసులకు సమాచారం ఇచ్చి



అనుమతితో వారి వారి ధర్నాలు నిర్వహించుకోవచ్చని ఆయన సూచించారు. ప్రజలు ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా నిరసనలు తెలుపవచ్చునని ఆయన తెలిపారు . ఇటీవల నగరంలో అక్కడక్కడ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నట్లు చూస్తున్నామని



ముఖ్యమంత్రి, మంత్రులు తరచుగా సెక్రటేరియట్ రావడం వల్ల కొంతమేర ట్రాఫిక్ సమస్య ఏర్పడిందని వాటిని ఎప్పటికప్పుడు తమ ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పరిష్కరిస్తుందని సిపి తెలిపారు.

# కాప్రాలో యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు....

### - కొనసాగుతున్న కమర్షియల్ కట్టడాలు ..
### - బారీషెడ్ల నిర్మాణాలు..



**తెలంగాణ వీణ/కాప్రా:** కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమంగా కమర్షియల్ నిర్మాణాలు కొనసాగుతునే ఉన్నాయి. చర్లపల్లి డివిజన్ ప్రధాన రహాదారి పక్కనే విచ్ఛల విడిగా కమర్షియల్ నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవటం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. నిబంధలకు విరుద్ధంగా విచ్ఛలవిడిగా సర్కిల్ పరిధిలో బారీ షెడ్ల నిర్మాణాలతో పాటు కమర్షియల్ షెటర్ల నిర్మా



ణాలు చేపడుతున్నారు. సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో తీసుకున్న అనుమతులకు చేపడుతున్న నిర్మాణాలకు ఏలాంటి పొంతన లేకుండా దర్జాగా నిర్మాణాలు చేపడుతున్నారు. కాప్రా, ఏఎస్ రావు నగర్ , చర్లపల్లి డివిజన్ల పరిదిలోని పలు కాలనీల్లో అడ్డగొలుగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతునే ఉన్నాయి. జీప్లస్ టూ అనుమతులతో అదనపు అంతస్తుల నిర్మాణాలు, రెసిడేన్షియల్ అనుమతులతో కమర్షియల్ నిర్మాణాలు కొనసాగిస్తున్నా అధికారులు పట్టించుకోవటం లేదని పలువురు విమర్శిస్తున్నారు. పట్టణ ప్రణాళికాధికారి కన్నుసన్నల్లోనే నిర్మాణాలు జరుగుతున్నాయనే ఆరొపనలు వినిపిస్తున్నాయి. కుషాయిగూడ ప్రధాన రహాదారి



పక్కనే నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల నిర్మాణాన్ని చెపట్టడమే కాకుండా వెనుక బాగంలో సిమ్మింగ్ ఫూల్ నిర్మాణంతో పాటు బారీ బహుళ షెడ్డు నిర్మాణ జరుగుతున్న అధికారులు పట్టించుకోకపోవటంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇక్కడి భవనంపై గతంలో పలు పిర్యాధులు వచ్చినా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిండం, బారీ షెడ్డు నిర్మాణం కొనసాగిస్తున్నా అధికారులు పట్టించుకొకపోవటంలో అంతర్యమేమిటని పలవురు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇక్కడి అక్రమ నిర్మాణాలపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తోన్నారు.

# నాగారం మున్సిపల్ పరిధిలో విచ్ఛలవిడిగా వెలుస్తోన్న బారీ షెడ్లు...

### - అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు ...
### - భవన నిర్మాణం పూర్తయిన వేళ చర్యలు
### - అధికారుల మొక్కుబడి చర్యలు...

**తెలంగాణ వీణ/కీసర :** నాగారం మున్సిపల్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా వెలుస్తోన్న అక్ర మ నిర్మాణాలపై తగిన చర్యలు తీసుకోవాలని పిర్యాదులు చేసినా పట్టించుకోవటం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.నాగారం నుంచి రాంపల్లి వెళ్లే ప్రధాన రహదారి పక్కనే నిబంధనలను ఉల్లంఘించి సెల్లార్ తో పాటు అదనపు అంతస్తుల నిర్మాణాన్ని చేపడుతున్నా పట్టించుకోవటం లేదని స్థానికులు ఆరొపిస్తున్నారు. మున్సిపల్ పరిధిలో నిబంధనలను ఉల్లంఘించి చేపడుతున్న నిర్మాణాలు, ఆదనపు అంతస్తుల భవనాలు, బారీ షెడ్ల నిర్మాణాలు విచ్ఛల విడిగా కొనసాగుతునే ఉన్నాయి. అధికారులు, ప్రజా ప్రతినిధుల అండదండలతోనే నిర్మాణాలు కొనసాగుతున్నాయని స్థానికులు బహిరంగంగానే ఆరొపిస్తున్నా అధికారులు పట్టించుకోవటం లేదని స్థానికులు వాపోతున్నారు. నాగారం నుంచి రాంపల్లికి వెళ్లే ప్రదాన రహాదారిపక్కనే తీసుకున్న అనుమతులకు చేపడుతున్న నిర్మాణానికి ఏలాంటి సంబంధం లేకుండా ఇష్టానుసారంగా నిర్మాణం పనులు జరుగుతున్నాయని నిర్మాణ దిశలోనే స్థానిక బీజేపీ నాయకులు కందాడి సత్తిరెడ్డి ఫిర్యాదు చేశారు. సర్వే నెంబరు 146,147 లోని ప్లాట్ 110 పార్టులో సుమారు 150



గజాల స్థలానికి అనుమతులు తీసుకుని సెల్లార్ నిర్మాణంతో పాటు రెట్టింపు స్థాయిలో నిర్మాణ పనులు చేపడుతున్నారనీ భవన నిర్మాణ దశలో ఫిర్యాదు చేశారు. అయితే అధికారులు మాత్రం నిర్మాణం పూర్తియిన తర్వత తూతూ మంత్రంగా చర్యలు తీసుకుని చేతులు



దులుపుకున్నారు. సెల్లార్ నిర్మాణంతో నాటు భవన నిర్మాణపనులు నిబంధనలను ఉల్లంఘించి సదరు నిర్మాణదారులు యథేచ్ఛగా నిర్మాణ పనులను పూర్తి చేసిన అనంతరం గొడలను, స్లాబ్ లపై రంధ్రాలు చేసి తూతూ మంత్రంగా కూల్చివేతలు చేపట్టి చేతులు దులుపుకున్నారు. అయితే స్థానిక ప్రజాప్రతినిధుల అండదండలతోనే ఇక్కడి నిర్మాణ పనులు పూర్తయినట్లు పలువురు ఆరొపిస్తున్నారు. అంతే కాకుండా మున్సిపల్ పరిధిలో బారీ షెడ్ల నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరొపనలున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మున్సిపల్ పరిధిలో వెలుస్తోన్న అక్రమ నిర్మాణాలపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్‌కి శుభాకాంక్షలు వెల్లువ



**తెలంగాణ వీణ/దుండిగల్:** కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే గారి నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు,మహిళా కార్యకర్తలు, నాయకులు, అభిమానులు,సంక్షేమ సంఘం సభ్యులు,కార్యకర్తలు ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ నీ కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద గౌడ్ మాట్లాడుతూ నియోజక వర్గంలోని అన్ని వర్గాల ప్రజల ఆశీర్వాదాలు, సంపూర్ణ మద్దతుతో ఇంతటి అఖండ విజయం లభించిందన్నారు.రానున్న ఐదేళ్లలో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ప్రత్యేక అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా ప్రథమ స్థానంలో ఉండేలా చేస్తాను అన్నారు.

## స్కూల్ బస్సు చక్రాల కింద పడి మూడేళ్ల బాలుడి మృతి..





**తెలంగాణ వీణ/చెర్లపల్లి:** స్కూల్ బస్సు చక్రాల కింద పడి మూడేళ్ల బాలుడి మృతి చెందిన సంఘటన చర్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బి.ఎన్.రెడ్డి నగర్ కాలనీలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికంగా నివసించే మంగ అనే మహిళలకు ముగ్గురు పిల్లలు. తాగుడుకు బానిసైన భర్త వదిలేయడంతో ముగ్గురు పిల్లలతో కలిసి తల్లిదండ్రుల పంచన చేరి, ఇళ్ళల్లో పాచిపని చేసుకుంటూ పోషించుకుంటోంది. పెద్ద పిల్లలు ఇద్దరూ శ్రీ సాయి మోడల్ స్కూల్ చదివిస్తుంది. రోజూ మాదిరిగానే శుక్రవారం ఉదయం ప్రణయ్ (3)తో పాటు తన అక్క, అన్నను బస్సు ఎక్కించేందుకు వాళ్ళ అమ్మమ్మ ఇంటికి సమీపంలో ఉన్న కూడలి వద్దకు వచ్చింది. పక్కనే ఉన్న అరుగుపై ప్రణయ్ ను కూర్చోబెట్టిన ఆమె పిల్లలు ఇద్దరినీ బస్సు ఎక్కించింది. ఈలోగా ప్రణయ్ అరుగు దిగి రోడ్డు పైకి పరుగెత్తుకుంటూ రావడం ఎవరూ గమనించలేదు. డ్రైవర్ బస్సును ముందుకు కదిలించడం, చక్రాల కింద పడి ప్రణయ్ తల చితికి మాంసం ముద్దలా మారడం క్షణాల్లో జరిగిపోయింది. విషయం గమనించిన స్థానికులు బస్సు డ్రైవర్ ను పట్టుకొని పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృత దేహాన్ని స్వాధీనం చేసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వై.మల్లికార్జున రావు తెలిపారు.

## వైభవంగా మల్లికార్జున స్వామి కళ్యాణం ...



**తెలంగాణ వీణ/కంటోన్మెంట్:** లోక కళ్యాణం కోసం శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్ర స్వామి ఆరాధ్య జనసేవా వాహిని ట్రస్ట్ వారు సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్స్ లో శ్రీ వీర భద్ర స్వామి వీధి పళ్ళెం మహోత్సవం రెండు రోజుల నుండి అంగ రంగ వైభవంగా జరుగుతుంది .ఇందులో భాగంగా శుక్రవారం శ్రీ శైల దేవస్థానం వారు శ్రీ శైలం భ్రమరాంభ సహిత శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణం కన్నుల పండుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పౌరాణికులు శ్రీ బంగారయ్య శర్మ , ప్రసిద్ధ ఆధ్యాత్మిక వేత్త శ్రీమతి అనంత లక్ష్మీ , ఇరు పక్షాల పెళ్లి పెద్దలుగా పోటా పోటీ గా కళ్యాణ వైభవాన్ని రస రమ్యంగా వివరించారు. ఈ కార్యక్రమానికి జంట నగరాల నలుమూలలనుండి అనేక మంది ఆరాధ్యులు, ట్రస్టు సభ్యులు తాడికొండ విజయ కుమార్, ట్రస్టు సభ్యులు సుధాకర్ గుప్తా , తాడికొండ శశి భూషణ , యమునా పాఠక్,దుర్గాప్రసాద్ గారు, విశ్రాంత ఐ. ఏ.ఎస్. ముక్తేశ్వర రావు, మడిపల్లి దక్షిణా మూర్తి, ప్రముఖ వాస్తు నిపుణులు శ్రీ ఎం.వి.ఎం రావు, తనికెళ్ల భరణి సినీ నేపథ్య గాయకుడు, స్వర కర్త నేమాని పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

## దర్గాను దర్శించుకున్న జంపన ప్రతాప్...



**తెలంగాణ వీణ/కంటోన్మెంట్:** జాంగీర్ పీర్ల దర్గాను శుక్రవారం దర్శించుకున్న మాజీ బోర్డ్ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్.. అనంతరం దర్గా లో ని జాంగీర్, బురాన్ పీర్ల పై చదర్ కప్పి మొక్కును తీర్చు కున్నారు.జంపన మాట్లాడుతూ..ప్రతి సంవత్సరం దర్గాను దర్శించుకోవడం,నమ్మకం తో ఆనవాయితీగా అలవాటైందని, అందరికి జరగాలని కోరుకున్నానని తెలిపారు.వీరితో పాటు వి ఆర్ ఆసుపత్రి ఎం.డి .నందకిశోర్, విశ్వనాథ్, ప్రభాకర్,దాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాలుని కోరిక నెరవేర్చిన బంజారాహిల్స్ పోలీసలు



**తెలంగాణ వీణ/బంజారాహిల్స్:** పోలీసు అధికారి కావాలనే ఏడేళ్ల బాలుడి కోరికను బంజారాహిల్స్ పోలీసులు తీర్చారు. ఆ బాలుడు క్యాన్సర్‌తో బాధపడుతున్నాడని మేక్ ఎ విష్ ఫౌండేషన్ ద్వారా తెలుసుకొని బాలుడిని సంతోషపరిచారు. గుంటూరుకు చెందిన మోహన్ సాయి గతేడాది క్యాన్సర్ బారిన పడ్డాడు. అప్పటి నుంచి హైదరాబాద్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆ చిన్నారికి పోలీసు కావాలనే కోరిక ఉందని ఆస్పత్రి సిబ్బంది తెలుసుకుని 'మేక్ ఎ విష్' ఫౌండేషన్ సభ్యులను సంప్రదించి.. చిన్నారిని బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు.అక్కడి సిబ్బంది చిన్నారిని సాదరంగా ఆహ్వానించి పోలీస్ అధికారిగా సీట్లో కూర్చోబెట్టారు. బంజారాహిల్స్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ జాకీర్ హుస్సేన్ చిన్నారికి పోలీసు గౌరవ వందనం చేశారు. మోహన్‌సాయి నుంచి కూడా గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో జరిగే పని విధానం గురించి వివరించి బహుమతులను అందజేశారు.

## సీసీ రోడ్డు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే, కార్పొరేటర్



**తెలంగాణ వీణ/కాప్రా:** కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్ సాయి నగర్ లో చేపట్టే సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవితో కలిసి శ్రీకారం చుట్టారు. శుక్రవారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని సాయినగర్ కాలనీలో 120 మీటర్ల సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజక వర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానన్నారు. ప్రజలకు కావల్సిన మౌళిక సదుపాయాలను మెరుగుపర్చేందుకు తగిన చర్యలు తీసుకుంటానన్నారు. పెండింగ్ లో ఉన్న అరకొర పనులను కూడా వేగంగా పూర్తి చేసి ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఆధికారులు,సిబ్బంది ఏ ఈ స్వరూప గారు వర్క్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్,డివిజన్ నాయకులు,కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## చెరువులోనే ఉన్న దోంగ...



**తెలంగాణ వీణ/జీడిమెట్ల:** మేడ్చల్ జిల్లా సైబరాబాద్ కమీషనరేట్ పరిధి సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో, ఒక ఇంట్లోకి చోరబడ్డ దొంగ, ఇల్లు గుల్ల చేసి పారిపోయేలోపు, అప్పుడే వచ్చిన యజమానులు, తప్పించుకునే ప్రయత్నంలో చెరువులోకి దూకిన దొంగ, స్థానికులు పోలీస్ లకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకొని , దొంగని బయటికి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్న సూరారం పోలీస్ సిబ్బంది. పోలీసులు ఎంత నచ్చ చెప్పిన బయటికి రాకుండా చెరువు మధ్యలో కూర్చున్న దొంగ, చీకటి పడుతున్న కూడా అక్కడే కూర్చున్నాడు పోలీసులు దొంగ ను బయట కు తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు.

# సిద్ధిపేట జిల్లాలో విషాదం....

**- భార్య, ఇద్దరు పిల్లలను కాల్చి.. ఆత్మహత్యకు పాల్పడ్డ కలెక్టర్ గన్ మెన్...**



**తెలంగాణ వీణ/సిద్ధిపేట:** సిద్ధిపేట జిల్లా చిన్నకొడూర్ మండలం రాముని పట్లలో విషాదం చోటు చేసుకుంది. సిద్ధిపేట జిల్లా కలెక్టర్ గన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న ఆకుల నరేష్ తుపాకీతో భార్యా, ఇద్దరు పిల్లలను కాల్చి, తాను కూడ కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ కలహాలే ఈ ఘటనకు కారణమని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వివరాల్లోకి వెళ్లితే... ఆకుల నరేష్ ప్రస్తుతం కలెక్టర్ వద్ద పీఎస్‌ఓగా విధులు నిర్వహిస్తున్నాడు. రోజు వారీగా విధులు నిర్వహించుకుని ఇంటికి వచ్చే సమయంలో 9 %ఎఎ% పిస్టోల్‌తో వచ్చాడు నరేష్. తన కుటుంబ సభ్యులైన భార్య చైతన్య, కుమారుడు రేవంత్, కుమార్తె హిమశ్రీలను ముందుగా పిస్టోల్‌తో కాల్చి, తాను కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కాగా నరేష్‌కు ఇటీవల అప్పుల బాధలు ఎక్కువయ్యాని తెలుస్తోంది. తీసుకున్న డబ్బులు చెల్లించాలంటూ వేధింపులు పెరిగాయి. అప్పుల విషయంలోనే తరుచూ భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ గొడవల కారణంగా ఆవేశంతో తన దగ్గర ఉన్న గన్‌ను తీసుకొని మొదటగా పిల్లలను కాల్చి, తర్వాత భార్యను కాల్చి తాను కాల్చుకున్నాడు . ఇద్దరు పిల్లలు స్కూలుకు వెళ్లగా, వారిని ఇంటికి తీసుకువచ్చి మరీ కాల్చి చంపేశాడు నరేష్. అయితే ఆకుల నరేష్ కి ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్‌లు ఆడే అలవాటు ఉందని తెలుస్తోంది. ఎప్పుడు చూసిన ఆన్‌లైన్ గేమ్స్ ఆడేవాడని, వాటి వల్లే రూ. 25 నుండి 30 లక్షల రూపాయల వరకు అప్పు అయినట్లు సమాచారం. కాగా, ఈ ఘటనకు సంబంధించి సమాచారం అందుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఘటనా స్థలానికి చేరుకున్న క్లూస్ టీం ఆధారాలను సేకరించారు. ప్రస్తుతం సిద్ధిపేట జిల్లా కలెక్టర్ జీవన్ పాటిల్ సెలవులో ఉన్నారు. డిసెంబర్ 14వ తేదీతో వెపన్‌ను తీసుకున్న ఆకుల నరేష్, కలెక్టర్ లీవ్‌లో ఉన్నాడని తెలిసి వెపన్‌తో ఇంటికి వెళ్ళాడని పోలీసులు తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. అయితే అప్పుల వాళ్లే ఈ అఘాత్యానికి పాల్పడ్డాడా ? లేక ఇతర కారాణాలేమైనా ఉన్నాయా అనే కొణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలి...

**- బిసిల అభివృద్ధికి రూ. రెండు లక్షల కోట్లు కేటాయించాలి - దేశవ్యాప్తంగా పూర్తి ఫీజు రీయింబర్స్ మెంట్‌కు సిఫార్స్ చెయ్యాలి - జాతీయ బిసి కమిషన్ చైర్మన్‌కు బిసి నేతల వినతి**



**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. బిసి డిమాండ్లను పరిష్కరించేలా కేంద్రానికి సిఫార్సు చేయాలని బిసి నేతలు, జాతీయ బిసి కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు. సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో ప్రతినిధి బృందం శుక్రవారం ఢిల్లీలో జాతీయ బిసి కమిషన్ చైర్మన్‌ను కలిసి వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిసిల సంక్షేమానికి రెండు లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించి ఆర్థిక, విద్య, ఉద్యోగ, శిక్షణ, అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని బిసి కమిషన్ చైర్మన్ హంసరాజ్ గంగారాంను కోరినట్లు తెలిపారు. 56 శాతం జనాభా ఉన్న బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయకపోవడం వల్ల ఈ కులాల అభివృద్ధి జరగడం లేదని అన్నారు. సామాజిక వర్గాలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖలు ఉన్నా, బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం దేశంలోని 75 కోట్ల మంది బిసిలకు రూ. 2 వేల కోట్లు కేటాయించి 56 శాతం జనాభా ను అవమానించారని విమర్శించారు. కేంద్ర బడ్జెట్ 45.50 లక్షల కోట్లు ఉంటే 56 శాతం జనాభా గల బిసిలకు కేవలం 2 వేల కోట్లు కేటాయించారన్నారు. ఇది ఏ మూలకు సరిపోతుందని కృష్ణయ్య ప్రశ్నించారు. రాజ్యాంగబద్ధమైన మండల్ కమిషన్ బిసి అభివృద్ధికి 40 సిఫార్సులు చేస్తే అందులో ఆర్థికాభివృద్ధికి 16 సిఫార్సులు చేశారని వాటిలో ఇంతవరకు ఒక్క సిఫార్సు కూడా అమలు చేయలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బిసిలకు విద్యా ఉద్యోగ రంగాలలో 27 శాతం రిజర్వేషన్లు కల్పించి వీటికి అనుబంధంగా ఆర్థికపరమైన రాయితీలు స్కాలర్ షిప్ లు, ఫీజు మంజూరు, హాస్టల్స్, గురుకుల పాఠశాలలు, నవోదయ పాఠశాలలు, మంజూరుకు బడ్జెట్ కేటాయించడం లేదన్నారు.అత్యంత వెనుకబడిన బిసిలకు ఆర్థికంగా చేయూతనిచ్చి ప్రతి కుటుంబానికి 10 లక్షల నుండి 50 లక్షల వరకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని కోరారు. రాజీవ్ ఫెలో షిప్ పథకం కింద అర్హులైన పిహెచ్‌డి స్కాలర్స్ అందరికీ స్టైఫండు మంజూరు చేయాలని, గురుకులపాఠశాల, హాస్టల్ భవనాల నిర్మాణాలకు బడ్జెట్ కేటాయించాలని కోరారు. పారిశ్రామిక పాలసీలలో, కాంట్రాక్టుల కేటాయింపులో బిసిలకు 50 శాతం కోటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు అమలు చేసే బిసి పథకాలకు 60 శాతం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని కోరారు.

### కేంద్రానికి సిఫార్సు చేస్తా...

బిసిల డిమాండ్లు న్యాయమైనవని ఈ డిమాండ్లు పరిశీలించి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని చైర్మన్ హంసరాజ్ గంగారాం హామీ ఇచ్చినట్లు ఆర్. కృష్ణయ్య తెలిపారు. చైర్మన్‌ను కలిసిన వారిలో ఆర్.కృష్ణయ్యతో పాటు జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ , డా. మరేష్, మహేందర్, కర్రీ వేణుమాధవ్, నీలా వెంకటేష్, అనంతయ్య, అంగిరేకుల వరప్రసాద్, పేసాగర్, వేముల రామకృష్ణ, పృథ్వీ గౌడ్, డా. పద్మలత, కృష్ణ మూర్తి, ఉదయ్ నేత, రవీందర్, శివ, కిరణ్ భాషయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి వెల్లువెత్తుతున్న ప్రజాదరణ...

**- ప్రజా భవన్ నుంచి పంజాగుట్ట చౌరస్తా వరకు క్యూలైన్లు - దాదాపు 2 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ - అటు ట్రాఫిక్ నియంత్రణ - ఇటు ప్రజావాణికి క్రమపద్ధతిలో క్యూలైన్ ద్వారా లోపలికి పంపడం - పోలీసులకు టఫ్ టాస్క్‌గా మారిన వైనం**



**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** ప్రజావాణికి జనం పోటెత్తారు. ప్రతి మంగళ, శుక్రవారం ప్రజావాణి నిర్వహించాలని సిఎం రేవంత్ రెడ్డి నిర్ణయిం చడంతో ప్రజావాణిలో ప్రజల నుంచి వినతుల్ని మంత్రులు స్వీకరిస్తున్నారు. ఫిర్యాదులు స్వీకరించి, సమస్య తీవ్రత బట్టి అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. శుక్రవారం ప్రజావాణిలో వినతులు సమర్పించేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. శుక్రవారం ఉదయం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి హైదరాబాద్‌కు ప్రజలు తరలివచ్చారు. ఉదయం 5 గంటలకే పెద్దసంఖ్యలో ప్రజలు క్యూలైన్లలో నిలబడ్డారు. ఈ క్యూలైన్ 9 గంటల కల్లా రెండు కిలోమీటర్లకు పెరిగిపోయింది. దీంతో బేగంపేట నుంచి పంజాగుట్ట సిగ్నల్ వరకు క్యూలైన్ ఏర్పడింది. బేగంపేట ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది.ప్రజావాణికి వచ్చిన వారిని క్రమపద్ధతిలో నిల్చొబెట్టి ఒక్కొక్కరిగా లోపలికి పంపడం పోలీసులకు కొంత టఫ్ టాస్క్‌గా మారింది. కాగా, కొందరు రాత్రి నుంచే ప్రజావాణిలో తమ సమస్యలపై వినతిపత్రాలు సమర్పించేం దుకు వచ్చిన వారున్నారు. వారంలో రెండు రోజులు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని సిఎం రేవంత్ ప్రకటించారు. సిఎం రేవంత్ ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించారు. ఆ తర్వాత ప్రజావాణిగా మార్చా రు. ప్రజావాణిలో వినతులు సమర్పించేందుకు వచ్చిన ప్రజలతో బేగంపేట శుక్రవారం రద్దీగా మారింది. మరోవైపు సిఎం క్యాంపు కార్యాలయాన్ని డిప్యూటీ సిఎం అధికారిక నివాసంగా మార్చిన నేపథ్యంలో ప్రజావాణిలో ఆయన ప్రజల ఫిర్యాదులు స్వీకరించారు.అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క కొంత సేపు ప్రజల నుంచి వినతులు స్వీకరించిన తర్వాత అధికారులు ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులను శాఖల వారీగా పంపుతున్నారు. దీంతో.. సిఎం స్థాయిలో తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే ఉద్దేశంతో రాష్ట్రం నలు మూలల నుంచి ప్రజలు వేలాదిగా ప్రజా భవన్‌కు తరలివస్తున్నారు. పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి రావడంతో బేగంపేట ప్రాంతాలు కిక్కిరిసిపోయాయి. ప్రజలకు ఇబ్బంది కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. గతంలో ఉన్న ఇనుప కంచెలను తొలగించారు. క్యూలైన్లలో ప్రజలు క్యాంపు కార్యాలయానికి చేరుకుంటున్నారు. ఉదయం పది గంటల్లోపు వచ్చిన వారి నుంచి వినతులు స్వీకరి స్తామని అధికారులు ముందస్తుగానే ప్రకటించారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా సమస్యలు చెప్పుకునేందుకు ప్రజలందరూ హైదరాబాద్ ప్రజా భవన్‌కే రానవసరం లేకుండా ఎంఎల్‌ఎలతో నియోజకవర్గాల్లోనూ ప్రజావాణి నిర్వహింపజేస్తే బాగుంటుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రజావాణి నియోజకవర్గాల్లోనే నిర్వహించడం వల్ల స్థానిక సమస్యలు ఎక్కడికక్కడ పరిష్కారమవడమే కాకుండా ప్రజలకు హైదరాబాద్ దాకా వచ్చే భారం తగ్గుతుంది. ప్రజాభవన్ వద్ద రద్దీ తగ్గి ఇక్కడి యంత్రాంగం మీద ఒత్తిడి తగ్గే అవకాశం ఉంటుంది. ప్రజావాణిలో ఎక్కువగా భూముల సంబంధిత సమస్యలు, ధరణి, ఆరోగ్యం, నిరుద్యోగం అంశాలపైనే ఎక్కువ అర్జీలు వస్తున్నట్లు సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రజాదర్బా ర్ పేరుతో ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమానికి తొలిరోజు సిఎం రేవంత్‌రెడ్డి నేరుగా హాజరై ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఆ తర్వాత కార్యక్రమం పేరును ప్రజావాణిగా పేరు మార్చారు. అప్పట్నించీ ఒక్కో రోజు ఒక్కో మంత్రి హాజరై ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరి స్తున్నారు. ఇప్పటివరకు ప్రజావాణికి మంత్రులు శ్రీధర్‌బాబు, కొండా సురేఖలు హాజరయ్యారు.

## సచిన్ తర్వాత ధోనీకే

# ఆ అరుదైన గౌరవం..

- ఏడో నంబర్ జెర్సీపై బీసీసీఐ కీలక నిర్ణయం



భారత జట్టు మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ ఆటకు వీడ్కోలు పలికి మూడేండ్లు దాటింది. టీమిండియాకు ఆడినన్ని రోజులు ధోనీ భారత క్రికెట్‌కు విశిష్ట సేవలందించాడు. దేశానికి మూడు ఐసీసీ ట్రోఫీలు అందించిన మహీ భాయ్‌కు భారత క్రికెట్ బోర్డు అరుదైన గౌరవం కల్పించింది. అతడు ధరించిన ఏడో నంబర్ జెర్సీకి వీడ్కోలు ప్రకటించింది. ఇకపై ధోనీ జెర్సీ నంబర్‌ని ఎవరికి కేటాయించకూడదని బీసీసీఐ నిర్ణయించింది.ఏడో నంబర్ జెర్సీని మరెవరూ ధరించకూడదని భారత క్రికెటర్లకు తేల్చి చెప్పింది. దాంతో, లెజెండరీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ తర్వాత ఈ ఘనత సాధించిన రెండో ఆటగాడిగా ధోనీ రికార్డుకెక్కాడు. పదో నంబర్ జెర్సీతో బరిలోకి దిగిన సచిన్ ప్రపంచ క్రికెట్‌లో పరుగుల వీరుడిగా అవతరించాడు. అతడు రిటైర్మెంట్ పలికిన అనంతరం బీసీసీఐ 10వ నంబర్‌ను ఎవరికీ ఇవ్వకూడదని నిర్ణయం తీసుకుంది.

# భారత్, పాక్‌లకు షాకిచ్చిన పసికూనలు..

దుబాయ్ వేదికగా జరుగుతున్న ఆసియా క్రికెట్ కౌన్సిల్ అండర్ 19 ఆసియా కప్ -2023లో సంచలన ఫలితాలు వెలువడ్డాయి. అగ్రశ్రేణి జట్లు అయిన భారత్, పాకిస్తాన్‌లకు సెమీఫైనల్‌లో బంగ్లాదేశ్, యూఏఈలు ఊహించని షాకిచ్చాయి. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన భారత్‌కు బంగ్లాదేశ్ షాకివ్వగా.. పాకిస్తాన్‌ను యూఏఈ ఓడించింది. భారత్-బంగ్లాదేశ్ మధ్య దుబాయ్‌లోని ఐసీసీ అకాడమీ వేదికగా ముగిసిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత అండర్ - 19 జట్టు.. 42.4 ఓవర్లలో 188 పరుగులకే ఆలౌట్ అయింది. దేశవాళీ క్రికెట్‌లో ముంబై తరఫున ఆడే సర్ఫరాజ్ ఖాన్ తమ్ముడు ముషీర్ ఖాన్.. 62 బంతుల్లో 50 పరుగులు చేయగా.. హైదరాబాద్ ప్లేయర్ మురుగన్ అభిషేక్.. 62 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. బంగ్లా బౌలర్లలో మరుఫ్ మృధ నాలుగు వికెట్లు తీశాడు. అనంతరం బంగ్లాదేశ్.. 42.5 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఆ జట్టులో అరిఫుల్ ఇస్లాం (94), అహ్రార్ అమిన్ (44)లు రాణించి ఆ జట్టును విజయతీరాలకు చేర్చారు.ఇక పాక్ %--% యూఏఈ మధ్య జరిగి మరో సెమీస్‌లో యూఏఈని తొలుత 193 పరుగులకే కట్టడి చేసిన పాకిస్తాన్ ఛేదనలో మాత్రం చేతులెత్తేసింది. 194 పరుగుల



ఛేదనలో పాక్ కుర్రాళ్లు.. 49.3 ఓవర్లలో 182 పరుగులే చేసి ఆలౌట్‌అవడంతో యూఏఈ 11 పరుగుల తేడాతో విజయం సాధించింది. యూఏఈ బౌలర్లు సమిష్టిగా రాణించి పాక్‌కు షాకిచ్చారు. సంచలన విజయాలతో ఫైనల్ చేరిన బంగ్లాదేశ్, యూఏఈలు డిసెంబర్ 17న తుదిపోరులో ఢీకొననున్నాయి.

## రెండు వికెట్లు కోల్పోయిన ఇంగ్లండ్..

# ఏకైక టెస్టులో పట్టుబిగిస్తున్న భారత్



స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఏకైక టెస్టులో భారత మహిళల జట్టు పటిష్ట స్థితిలో నిలిచింది. తొలి ఇన్నింగ్స్‌లో 428 రన్స్ కొట్టిన టీమిండియా.. ఆ తర్వాత బౌలింగ్‌లోనూ సత్తా చాటింది. ప్రమాదకరమైన సోఫియా డంక్లే(11)ను రేణుకా సింగ్ వెనక్కి పంపింది.ఆ కాసేపటికే హీథర్ నైట్(11)ను పూజా వస్త్రాకర్ ఔట్ చేసి ఇంగ్లండ్‌ను దెబ్బ కొట్టింది. 28 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయిన ఇంగ్లీష్ జట్టును నాట్ సీవర్ బ్రంట్(35), టామీ బ్యూమంట్(6) ఆదుకున్నారు. వీళ్లు ఆచితూచి ఆడుతూ మూడో వికెట్‌కు 39 రన్స్ జోడించారు. దాంతో, లంచ్ సమయానికి ఇంగ్లండ్ రెండు వికెట్ల నష్టానికి 67 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ ఇంకా 361 పరుగులు వెనకబడి ఉంది.

# ఆసీస్ భారీ స్కోరు.. ధీటుగా బదులిస్తున్న పాకిస్తాన్..



ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న పాకిస్తాన్ తొలి టెస్టులో భాగంగా బౌలింగ్‌లో విఫలమైనా బ్యాటింగ్‌కు అనుకూలిస్తున్న పిచ్‌పై ధీటుగా బదులిస్తోంది. ఆసీస్ పేస్ త్రయం మిచెల్ స్టార్క్, జోష్ హెజిల్‌వుడ్, పాట్ కమిన్స్‌లను తట్టుకుని ఆసీస్ తొలి ఇన్నింగ్స్ స్కోరును కరిగిస్తోంది. రెండో రోజు ఆట ముగిసేసమయానికి పాకిస్తాన్.. 53 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి 132 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్.. 113.2 ఓవర్లలో 487 పరుగుల భారీ స్కోరు చేసింది. తొలి టెస్టు ఆడుతున్న పాక్ ఆల్ రౌండర్ అమీర్ జమాల్.. ఆరు వికెట్లతో అదరగొట్టాడు.పెర్త్ వేదికగా జరుగుతున్న మొదటి టెస్టులో ఆసీస్.. డేవిడ్ వార్నర్ (164) తో పాటు మిచెల్ మార్ష్ (107 బంతుల్లో 15 ఫోర్లు, 1 సిక్స్) రాణించడంతో ఆ జట్టు భారీ స్కోరు సాధించింది. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన పాకిస్తాన్‌కు ఓపెనర్లు అబ్దుల్లా షఫీక్ (42), ఇమామ్ ఉల్ హక్ (38 బ్యాటింగ్) లు తొలి వికెట్‌కు 74 పరుగులు జోడించారు. 36 ఓవర్ల పాటు ఆడి 74 పరుగులు జోడించిన ఈ జోడీని ఆసీస్ స్పిన్నర్ నాథన్ లియాన్ విడదీశాడు.షఫీక్ నిష్క్రమించిన తర్వాత క్రీజులోకి వచ్చిన కెప్టెన్ షాన్ మసూద్ (43 బంతుల్లో 30, 5 ఫోర్లు) వేగంగా ఆడాడు. రెండో వికెట్‌కు ఈ ఇద్దరూ 49 పరుగులు జోడించారు. అయితే ఆట మరో నాలుగు ఓవర్లలో ముగుస్తుందనగా.. స్టార్క్ వేసిన 50వ ఓవర్లో మూడో బంతికి మసూద్, వికెట్ కీపర్ అలెక్స్ కేరీకి క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. రెండో రోజు ఆట ముగిసేసమయానికి పాకిస్తాన్.. 53 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి 132 పరుగులు చేసింది. ఇమామ్ ఉల్ హక్, ఖుర్రమ్ షాజాద్ (7 బ్యాటింగ్)లు క్రీజులో ఉన్నారు. తొలి ఇన్నింగ్స్‌లో ఆ జట్టు ఇంకా 355 పరుగులు వెనుకబడి ఉంది. బాబర్ ఆజమ్‌తో పాటు సౌద్ షకీల్, సర్ఫరాజ్ అహ్మద్, అగా సల్మాన్, ఫహీమ్ అష్రఫ్‌లు క్రీజులో ఉన్నారు.

## లంక క్రికెట్ జట్టుకు కన్సల్టెంట్‌గా

# జయసూర్య నియామకం



**కొలంబో:** మాజీ బ్యాటర్ సనత్ జయసూర్య మళ్లీ కనిపించనున్నారు. శ్రీలంక క్రికెట్ జట్టుకు అతన్ని ఓ ఏడాది పాటు కన్సల్టెంట్‌గా నియమించారు. లంక క్రికెట్ బోర్డుకు సంబంధించిన క్రికెటర్లు, కోచ్‌లను జయసూర్య పరిశీలించనున్నారు. ప్లేయర్లు వ్యక్తిగత నైపుణ్యాన్ని పెంచుకునే రీతిలో అతను సలహాలు, సూచనలు ఇవ్వనున్నాడు. కోచింగ్ స్టాఫ్‌ను కూడా మానిటర్ చేయనున్నారు. జాతీయ క్రికెటర్లకు నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నాడు.జయసూర్యపై రెండేళ్ల బ్యాన్ ఉన్న విషయం తెలిసిందే. 2019లో జరిగిన ఐసీసీ యాంటీ కరప్షన్ యూనిట్ విచారణను జయసూర్య తిరస్కరించారు. అయితే ఆరోపణలు అంగీకరించడంతో ఆయన్ను రెండేళ్లు బ్యాన్ చేశారు. గతంలో రెండుసార్లు శ్రీలంక చీఫ్ సెలెక్టర్‌గా చేశాడు. రెండు సార్లు వివిధ రకాల ఆరోపణలు ఎదుర్కొన్నాడతను.

## ధోనీపై బెట్టింగ్ ఆరోపణలు..

# ఐపీఎస్ అధికారికి 15 రోజుల జైలు శిక్ష

భారత మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీపై 10 ఏండ్ల క్రితం బెట్టింగ్, స్పాట్ ఫిక్సింగ్ ఆరోపణలు చేసిన ఐపీఎస్ అధికారికి జైలు శిక్ష పడింది. మద్రాస్ హైకోర్టు శుక్రవారం జి.సంపత్ కుమార్ అనే ఆఫీసర్‌కు 15 రోజుల జైలు శిక్ష విధించింది.ధోనీ దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ కేసును ద్విసభ్య ధర్మాసనం విచారించింది. కేసు పూర్వాపరాలను నిశితంగా పరిశీలించిన జస్టిస్ ఎస్ ఎస్ సుందర్, జస్టిస్ సుందర్ మోహన్‌లు సంపత్ కుమార్‌కు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. అంతేకాదు తమ తీర్పుపై అప్పీల్ చేసుకునేందుకు సంపత్‌కు 30 రోజుల గడువు ఇచ్చారు.ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2013 ఎడిషన్‌లో స్పాట్ ఫిక్సింగ్‌కు, బెట్టింగ్ కేసు పెద్ద దుమారం రేపిన విషయం తెలిసిందే. ఆ కేసును ఐపీఎస్ అధికారి అయిన జి. సంపత్ కుమార్ దర్యాప్తు చేశాడు. ఆ కేసుతో చెన్నై సూపర్ కింగ్స్ మాజీ టీమ్ ప్రిన్సిపల్ మెయియప్పన్‌కు సంబంధం ఉండడంతో ధోనీకి కూడా బెట్టింగ్‌కు పాల్పడే ఉంటాడని సంపత్ తీవ్ర ఆరోపణలు చేశాడు. దాంతో, కోర్టును ఆశ్రయించిన ధోనీ అతడిపై కేసు ఫైల్ చేశాడు.ఉద్దేశపూర్వకంగానే సంపత్ తనను ఇరికించాలని చూస్తున్నాడని మహీ రాతపూర్వకంగా రాసి ఇచ్చాడు. అప్పట్లో జీ మీడియా కూడా బెట్టింగ్‌లో ధోనీ పాత్ర ఉందంటూ కథనాలు ప్రచురించింది. దాంతో, ఆ కేసును మద్రాస్ హై కోర్టు సవాల్‌గా తీసుకొంది. అప్పటికే టీమిండియాకు రెండు వరల్డ్ కప్‌లు అందించిన మహీకి బెట్టింగ్‌తో సంబంధం లేదని తేల్చి చెప్పింది. 2013లో రాజస్థాన్ రాయల్స్ పేసర్ శ్రీశాంత్, అజిత్ చండీలాల్, అంకీత్ చవాన్‌లు బెట్టింగ్ పాల్పడిన విషయం తెలిసిందే.



## డీఆర్ఎస్ పనిచేయలే..

# బతికిపోయిన దక్షిణాఫ్రికా హిట్టర్..

దక్షిణాఫ్రికా పర్యటనలో టీ20 సిరీస్‌ను ఓటమితో ఆరంభించిన భారత జట్టు.. సంచలన ఆటతో సిరీస్‌ను సమం చేసింది. సిరీస్ డిసైడర్‌లో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్(100) విధ్వంసానికి.. యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్(60) మెరుపు బ్యాటింగ్ తోడవ్వడంతో టీమిండియా 201 రన్స్ కొట్టింది. భారీ ఛేదనలో సఫారీ జట్టు పవర్ ప్లేలోనే ఓపెనర్లను కోల్పోయింది. కెప్టెన్ మర్క్రమ్(26), క్లాసెన్(5) వెనుదిరిగాక వచ్చిన డేంజరస్ డేవిడ్ మిల్లర్(35) కూడా ఔటయ్యేవాడే. కానీ అదృష్టం కొద్దీ అతడు బతికిపోయాడు.అసలేం జరిగిందంటే.. ? రవీంద్ర జడేజా ఓవర్లో మిల్లర్ ఆడిన బంతిని కీపర్ జితేశ్ శర్మ అందుకున్నాడు. అంపైర్ నాటౌట్ ఇవ్వడంతో భారత జట్టు రివ్యూ తీసుకుంది. అయితే.. ఆ సమయంలో సాంకేతిక లోపం కారణంగా డీఆర్ఎస్ పనిచేయలేదు. దాంతో, మిల్లర్ బ్యాఇటింగ్ కొనసాగించాడు. కొద్దిసేపటి తర్వాత డీఆర్ఎస్ పనిచేసింది.అందులో మిల్లర్ ఔట్ అయినట్టు స్పష్టంగా కనిపించింది. దాంతో, జడేజాతో సహా కోచ్ రాహుల్ ద్రవిడ్ ఆసహనం వ్యక్తం చేశారు. చివరకు బర్త్ డే బాయ్ కుల్దీప్ యాదవ్ మిల్లర్‌ను బౌల్డ్ చేయడంతో సఫారీ ఇన్నింగ్స్ ముగిసింది. 106 పరగుల తేడాతో గెలిచిన భారత్ సిరీస్ సమం చేసింది. పొట్టి సిరీస్ ముగియడంతో ఇరుజట్లు వన్డే సమరానికి సిద్ధమవుతున్నాయి. డిసెంబర్ 17న జరిగే తొలి వన్డేలో భారత్, దక్షిణాఫ్రికా అమీతుమీ తేల్చుకోనున్నాయి.



# దీప్తి శర్మ ఫైఫర్.. ఇంగ్లండ్ ఫస్ట్ ఇన్నింగ్స్ ఖతం.. భారత్‌కు భారీ ఆధిక్యం

భారత్-ఇంగ్లండ్ మహిళల జట్ల మధ్య ముంబైలోని డాక్టర్ డీవై పాటిల్ స్టేడియం వేదికగా జరుగుతున్న ఏకైక టెస్టులో భారత్ పట్టుబిగిస్తోంది. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 428 పరుగుల భారీ స్కోరు చేసిన భారత్.. ఇంగ్లండ్‌ను తొలి ఇన్నింగ్స్‌లో 136 పరుగులకే కట్టడి చేసింది. ఆ జట్టులో నటాలి సీవర్ బ్రంట్ (70 బంతుల్లో 59, 10 ఫోర్లు) మినహా మిగిలినవారంతా విఫలమవ్వడంతో ఆ జట్టు తక్కువ స్కోరుకే పరిమితమైంది. భారత బౌలర్లలో స్పిన్నర్ దీప్తి శర్మ ఐదు ఓవర్లు మాత్రమే వేసి నాలుగు మెయిడిన్లు చేసి ఏడు పరుగులు మాత్రమే ఇచ్చి ఏకంగా ఐదు వికెట్లు పడగొట్టడంతో ఇంగ్లండ్ కథ ముగించింది.తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఏడు వికెట్లు కోల్పోయి 401 పరుగులు చేసిన భారత్.. రెండో రోజు ఓవర్ నైట్ స్కోరుకు 18 పరుగులు మాత్రమే జోడించి ఆలౌట్ అయింది. అనంతరం తొలి ఇన్నింగ్స్‌కు వచ్చిన భారత్.. ఇంగ్లండ్‌ను ఆది నుంచే నిలువరించింది. ఓపెనర్ బ్యూమంట్ (10), డంక్లీ (11)లతో పాటు కెప్టెన్ హీథర్ నైట్ (11) కూడా విఫలమయ్యారు.

## షేర్ ఖుల్ గయే.. హృతిక్ రోషన్ 'ఫైటర్' నుంచి ఫస్ట్ సింగిల్ రిలీజ్

బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్, దీపికా పదుకొణె ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'ఫైటర్'. వార్, పఠాన్ వంటి బ్లాక్ బస్టర్ సినిమాల ఫేమ్ సిద్దార్థ్ ఆనంద్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. వయాకామ్ 18 స్టూడియోస్, మార్ ఫ్లిక్స్ పిక్చర్స్ సంస్థలపై మమతా ఆనంద్, రామన్ చిబ్, అంకు పాండే గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఈ మూవీలో అనిల్ కపూర్, అక్షయ్ ఒబెరాయ్, సంజీదా షేక్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. రిపబ్లిక్ డే కానుకగా జనవరి 25న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక విడుదల తేదీకి ఇంకా నెల రోజులు ఉండటంతో మేకర్స్ ఇప్పటినుంచే ప్రమోషన్స్ మొదలుపెట్టారు. ఈ సినిమా నుంచి ఇప్పటికే వచ్చిన ఫస్ట్ లుక్‌లతో పాటు విడుదలైన మూవీ టీజర్‌కు ప్రేక్షకుల వద్ద నుంచి సాలిడ్ రెస్పాన్స్ వచ్చింది.ఇదిలా ఉంటే.. తాజాగా ఈ మూవీ నుంచి మేకర్స్ ఫస్ట్ సింగిల్‌ను విడుదల చేశారు. "షేర్ ఖుల్ గయే" అంటూ సాగే ఈ పార్టీ సాంగ్‌ను చిత్రబృందం సోషల్ మీడియా వేదికగా వదిలింది. ఈ పాటలో హృతిక్ రోషన్ , దీపికా పదుకొనె డాన్స్ మూమెంట్స్ ఫాన్స్ ను ఫిదా చేస్తున్నాయి. ఈ సినిమాలో హృతిక్ రోషన్ స్క్వాడ్రన్ లీడర్ షంషేర్ పఠానియా (పాటీ)గా కనిపించనుండగా.. స్క్వాడ్రన్ లీడర్ మిన్నిగా (దీపికా పదుకొనే).. గ్రూప్ కెప్టెన్ రాకేష్ జై సింగ్ పాత్రలో అనిల్ కపూర్ కనిపించనున్నాడు.



## అందుకే అప్పుడు అమ్మను దూరం పెట్టా : జాన్వీ కపూర్



దివంగత అలనాటి అందాల తార శ్రీదేవి కూతురుగా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది జాన్వీకపూర్ ధడక్ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై ఎంట్రీ ఇచ్చి.. తొలి సినిమాతోనే అగ్ర దర్శకనిర్మాతల దృష్టిని ఆకర్షించింది. కెరీర్ తొలినాళ్లలోనే ఓ వైపు గ్లామరస్ పాత్రలు చేస్తూనే.. మరోవైపు పర్‌ఫార్మెన్స్ ఓరియెంటెడ్ రోల్స్‌తో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. రొమాంటిక్, కామిక్, హార్రర్, థ్రిల్లర్.. ఇలా అన్ని జోనర్లలో సినిమాలు చేస్తూ వెళ్తూ తల్లికి తగ్గ తనయగా పేరు తెచ్చుకుంటోంది. బాలీవుడ్‌లో ఈ భామకు విజయాలు తక్కువే అయినా ఆమె పోషించిన పాత్రలకు మాత్రం మంచి మార్కులు పడ్డాయి. ఇప్పుడు తెలుగులో తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమైంది. టాలీవుడ్ స్టార్ నటుడు ఎన్టీఆర్‌తో కలిసి 'దేవర'లో నటిస్తోంది. ఈ నేపథ్యంలో ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న జాన్వీ.. తన తల్లి శ్రీదేవిని గుర్తు తెచ్చుకుంది.

## ఆ భాషలో టైటిల్ చేంజ్ చేసిన రవితేజ 'ఈగల్'.. కొత్త టైటిల్ ఏంటంటే?



టైగర్ నాగేశ్వరరావు వంటి పాన్ ఇండియా సినిమాతో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు మాస్ మహారాజ రవితేజ అక్టోబర్ 19న దసరా కానుకగా భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా.. బాక్సాఫీస్ వద్ద భారీ డిజాస్టర్‌గా మిగిలింది. ఎక్కువ నిడివితో మొదట్లో డివైడ్ టాక్ రావడంతో 20 నిమిషాల పాటు లెంగ్త్ తగ్గించారు. దీంతో సినిమాపై ప్రేక్షకుల అభిప్రాయం మారినప్పటికీ ఓ మోస్తారు కలెక్షన్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. పాన్‌ఇండియా రేంజ్‌లో విడుదలైనప్పటికీ హిందీతో పాటు దక్షిణాది భాషల్లోనూ అంతగా ప్రభావం చూపలేకపోయింది. అయితే ఈ సినిమా తర్వాత రవితేజ నటిస్తున్న మరో పాన్ ఇండియా చిత్రం ఈగల్ టాలీవుడ్ సినిమాటోగ్రాఫర్ కమ్ డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ఇక ఈ మూవీలో అనుపమపరమేశ్వరన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. కావ్య థాపర్ మరో కీలక పాత్రలో నటిస్తోంది. సంక్రాతి కానుకగా ఈ సినిమాను జనవరి 13న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు మేకర్స్ ప్రకటించారు. అయితే ఈ సినిమాకు సంబంధించి మేకర్స్ తాజాగా ఒక అప్‌డేట్ ఇచ్చారు. ఈ మూవీని హిందీలో 'సహదేవ్' అనే పేరుతో విడు దల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. హిందీ వెర్షన్‌కు సంబంధించిన టీజర్‌ను ఈ రోజు రాత్రి విడుదల చేయనున్నట్లు వెల్లడించింది.ఇక ఈగల్‌లో కావ్య థాపర్, నవదీప్, శ్రీనివాస్ అవసరాల, మధు బాల ఇతర నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్నారు. డవ్‌జాండ్ సంగీతం అందిస్తున్నారు.మరోవైపు ఈ సంక్రాంతికి టాలీవుడ్ బాక్సాఫీసు వద్ద గట్టిపోటీ వుండబోతుంది. మహేష్ బాబు గుంటూరు కారం, వెంకటేష్ సైంధవ్, రవితేజ ఈగల్, నాగార్జున 'నా సామిరంగ' తో పాటు పాటు ప్రశాంత్ వర్మ డైరెక్ట్ చేస్తున్న క్రేజీ మూవీ హనుమాన్.. సంక్రాంతి బెర్త్ ని ఖరారు చేసుకున్నాయి.

## పర్పుల్ శారీలో తృప్తి డిమ్రీ పరువాల విందు



ముంబై : యానిమల్ మూవీతో స్టార్ స్టేటస్ దక్కించుకున్న తృప్తి డిమ్రీ లేటెస్ట్ ఇన్‌స్టాగ్రాం పోస్ట్‌లో పర్పుల్ శారీలో పరువాల విందుతో రెచ్చిపోయింది. యానిమల్‌లో జోయా క్యారెక్టర్‌లో తృప్తి డిమ్రీ నటన ప్రేక్షకులను కట్టిపడేసింది. ఈ మూవీలోని క్యారెక్టర్లు ఆమెను బాభి 2గా పిలుస్తుంటారు.

## ఏపీ సీఎం జగన్‌పై రాంగోపాల్ వర్మ ఇంట్రెస్టింగ్ కామెంట్స్

రామ్ గోపాల్ వర్మ కాంపౌండ్ నుంచి వ్యూహం సినిమా వస్తున్న విషయం తెలిసిందే. వైఎస్ జగన్ కాంగ్రెస్ నుంచి విడిపోయిన తర్వాత.. వైఎస్సార్సీపీ పెట్టాక ఏర్పడిన పరిస్థితుల నేపథ్యంలో వ్యూహం సినిమా తెరకెక్కించాడు వర్మ. ఈ సినిమాను రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నాడు ఆర్జీవి. మొదటి భాగం వ్యూహం.. రెండో భాగం శపథం. వ్యూహం డిసెంబర్ 29న ప్రేక్షకుల ముందుకు రానుంది.వ్యూహం ట్రైలర్ 2 లాంఛ్ సందర్భంగా వర్మ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసి మరోసారి వార్తల్లో నిలిచాడు. అరచేతిని అడ్డం పెట్టి వ్యూహం సినిమాను ఆపలేరని అన్నాడు రాంగోపాల్ వర్మ. వ్యూహం గురించి వర్మ మాట్లాడుతూ.. ఏపీ సీఎం నాకు పరిచయం లేదు. వైఎస్ చనిపోయిన తర్వాత ఏం జరిగిందో సినిమాలో చూపించాం. సినిమాలో అన్ని పాత్రలు కల్పితాలేనంటూ మరోసారి తనదైన శైలిలో క్లారిటీ ఇచ్చేశాడు . రెండో భాగం శపథంను జనవరి 25న విడుదల చేయనున్నట్టు ప్రకటించాడు వర్మ.



### జూనియర్ ఎన్టీఆర్ దేవరపై
## శ్రీకాంత్ ఏమన్నాడంటే..?

జూనియర్ ఎన్టీఆర్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం దేవర . ఫిషింగ్ హార్బర్ విలేజ్, పోర్ట్ మాఫియా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇటీవలే దేవరకు సంబంధించి ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ అందించి నందమూరి అభిమానులను ఫుల్ ఖుషీ చేశాడు నిర్మాత కల్యాణ్ రామ్.దేవర చిత్రాన్ని హైటెక్నికల్ వాల్యూస్‌తో తెరకెక్కిస్తుండటంతో.. యూనిట్ ఎక్కువ టైం తీసుకుంటుంది. త్వరలోనే దేవర గ్లింప్స్ రాబోతుంది. దీనికి సంబంధించిన పనులు కూడా కొనసాగుతున్నాయి. దేవరతో మీరంతా కొత్త ప్రపంచంలోకి వెళతారు. సినిమాలో కథానుగుణంగా వీఎఫ్ఎక్స్ పనులు భారీగా ఉన్నాయి. వీలైనంత త్వరలో గ్లింప్స్ డేట్ ప్రకటిస్తాం.. అప్పటివరకు ఓపిక పట్టండి..అని చెప్పుకొచ్చాడు.ఈ చిత్రంలో సీనియర్ హీరో శ్రీకాంత్ కీలక పాత్రలో నటిస్తున్నాడని తెలిసిందే. దేవర గురించి శ్రీకాంత్ మాట్లాడుతూ.. దేవర అవుట్ పుట్ చాలా బాగా వస్తుంది. షూటింగ్ చివరి దశలో ఉందన్నాడు. అంతేకాదు విడుదల గురించి అడిగితే.. రిలీజ్ విషయంలో ఎలాంటి ఆలస్యం ఉండదని. ముందుగా అనుకున్న ప్రకారమే ఏప్రిల్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుందని క్లారిటీ వచ్చేసింది.దేవరలో బాలీవుడ్ యాక్టర్ సైఫ్ అలీఖాన్ భైర పాత్రలో (విలన్‌గా) కనిపించబోతున్నాడు. ప్రకాశ్ రాజ్, షైన్ టామ్ ఛాకో, మురళీ శర్మ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రంతో బాలీవుడ్ భామ జాన్వీకపూర్ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది.౦


## రిపోర్టర్లు కావలెను

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
69 TV తెలుగు

తెలుగు లో రాయగల సమర్థత ,
సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న
తెలంగాణ వీణ తెలుగు దినపత్రిక
మీకు సరైన వేదిక

అన్నీ జిల్లాలు , మండలాలు, నియోజకవర్గాల పరిధిలో
పని చేసేందుకు అవకాశం కలిపిస్తోంది.

వివరాల కొరకు సంప్రదించల్సిన ఫోన్ నెంబర్ లు
91 90525 22626
91 98485 99616

email: telanganaveenaofficial@gmail.com
Website: https://telanganaveena.com/



Published and Printed by Vulloju Srinivas on Behalf of Sri Veena Publications Printed at Telangana Veena Flat N0: 204 Mythri Apartments,Opp Bsnl Office Ecil,Kapra,Med Responsible for Selection of News Under the PRB ACT, Phone number: 040 35668720,RNI Reg N0.TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written